

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి


సోమవారం 5 జనవరి 2026

పేజీలు 11


నాయుడుపేటలో

ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి

# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా..




యథేచ్ఛగా రేషన్ బియ్యం అక్రమ రవాణా..

పట్టించుకోని విజిలెన్స్, సివిల్ సప్లై అధికారులు

కేటుగాళ్లకు వనరుగా మారిన రేషన్ బియ్యం

మూలాలను గుర్తించడంలో అధికారుల విఫలం

లక్షలు ముడుపులు తీసుకుని

వదిలేస్తున్న వైనం

నిత్యం టన్నుల

కొద్దీ రవాణా

నాయుడుపేట, మేజర్ న్యూస్

అవి పేదల ఆకలి తీర్చే బియ్యం కానీ అక్రమార్కులకు కోట్లు తెచ్చి పెడుతున్నాయి. అడ్డదారులో వ్యాపారం చేసే కేటుగాళ్లకు వనరుగా మారింది. పేదల బియ్యం నాయుడుపేట నుంచి నెల్లూరు లోని ఓ రైస్ మిల్లుకు ఎల్లలు దాటిపోతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలు పస్తులు ఉండరాదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నారు. అయితే ప్రభుత్వ ఆశయానికి కొందరు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ రూ.కోట్లు ఆర్జిస్తున్నారు. నాయుడుపేట పట్టణంలో ముఠాగా ఏర్పడి రాత్రి వేళల్లో లారీలు, మినీ వ్యాన్లు, ఆటో ట్రాలీలలో నెల్లూరు జిల్లాలకు రహస్యంగా తరలిస్తున్నారు.గత కొంత కాలంగా సాగుతున్న ఈ వ్యవహారంలో ప్రతిరోజు టన్నుల కొద్ది బియ్యం పక్కదారి పడుతున్నాయి.

5లో..



## మార్చి 3న చంద్ర గ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూత

**తిరుమల, మేజర్ న్యూస్:**

చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ ఉదయం 9 నుండి సాయంత్రం 7.30 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని సుమారు 10.30 గంటల పాటు మూసివేయనున్నారు.మార్చి 3వ తేదీ సాయంత్రం 3.20 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 6.47 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సాయంత్రం 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యహవచనం నిర్వహిస్తారు. అనంతరం శ్రీవారి దర్శనం భక్తులకు 8:30 నుండి పునః ప్రారంభవుతుంది.

మిగతా 2లో..



4లో

కళాశాల భవనం పై నుంచి కిందకు

## దూకిన ఇంటర్ విద్యార్థిని

- విద్యార్థినికి తలకు తీవ్ర గాయాలు
- కేసును దర్యాప్తు చేస్తున్న డిఎస్పి చెంచుబాబు



తిరుమలలో వైభవంగా

## ప్రణయ కలహోత్సవం

**తిరుమల, మేజర్ న్యూస్:**

తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం సాయంత్రం ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు మలయప్పస్వామి వారు పల్లకి ఎక్కి మహాప్రదక్షణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షణంగా స్వామివారికి

మిగతా 8లో..



చిన్న రామాపురంలో వేడుకగా

## జల్లికట్టు సంబరాలు

- పలువురికి స్వల్ప గాయాలు
- గట్టి బందోబస్తును ఏర్పాటు చేసిన పోలీసులు



5లో

నేడు మీ కోసం కాల్ సెంటర్

## 1100 సేవలను వినియోగించుకోండి



జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్

8లో..

## తిరుమలలో వైభవంగా ప్రణయ కలహోత్సవం

మొదటిపేజీ తరువాయి

**ఆర్జితసేవలు రద్దు**

చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ మంగళవారం అష్టదళ పాద పద్మా రాధన సేవను, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్స వం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి భక్తులు ఈ విష యాలను గమనించి తమ తిరుమల యాత్ర ప్రణాళికను రూపొందించుకో వాల్సిందిగా కోరడమైనది.

## బోయకొండ గంగమ్మ సేవలో ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ బోయకొండ గంగమ్మ ని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కుటుంబ సభ్యులు, తెదేపా నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆదివారం కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ని స్థానిక ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులను వేద పండితులు ఆశీర్వదించారు. ఆలయ ఈవో ఏకాంబరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి, అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందించారు.

## బీజేపీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం

**బీజేపీ యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాల పద్మనాభం పిలుపు**



**వరదయ్యపాలెం మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దామని బీజేపీ యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాల పద్మనాభం యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం కీలపూడి ముత్యాలమ్మ గుడి ఆవరణలో పాల పద్మనాభం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాలపద్మనాభం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎస్ ముని సుబ్రహ్మణ్యం, బిజెపి నేతలు వి గజేంద్ర , గురుదేవ్ , హరిబాబు రెడ్డి, పురుషోత్తం, సత్యనారాయణ రెడ్డి నల్లి బాబు యాదవ్ తేజ అయ్యప్ప ఆనంద్, దిలీప్, వాసు, పరందామన్, అన్వేష్, సురేష్, గోవర్ధన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తొండుగులిలో ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ.



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు మండలం తొండుగులి గ్రామంలో పలువురు రైతులకు ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను స్థానిక తహసిల్దారు రాజశేఖర్ పంపిణీ చేశారు. శనివారం తొండుగులి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఒక కార్యక్రమంలో క్యూఆర్ కోడ్ ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దారు రాజశేఖర్ మాట్లాడుతూ గతంలో రీ సర్వే తర్వాత పంపిణీ చేసిన ఈ పటాదారుపాస్ పుస్తకాల్లో కొన్ని ఫోటోలు ఉండడం వల్ల ప్రస్తుత ప్రభుత్వం వాటిని వెనక్కి తీసుకుందన్నారు. ఈ నేపథ్యంలో వారందరికీ ప్రభుత్వ రాజముద్రలతో కూడిన ఈ పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే మిగిలిన పంచాయతీలో కూడా రీ సర్వే కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రిసర్వ్ డిటి త్యాగరాజు, వీఆర్వో కలైవనన్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎంబీయూలో ప్లేస్మెంట్ పేరుతో ఫీజులు దోపిడీ : ఎస్ఎఫ్ఐ



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం ఈఏపీసెట్ కన్వీనర్ కోటా ద్వారా చేరిన పేద విద్యార్థులను మాత్రమే లక్ష్యంగా చేసుకొని ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ పేరుతో బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఆరోపించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ అక్బర్, సహాయ కార్యదర్శులు వినోద్, తేజలు మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీ లో కన్వీనర్ కోటా విద్యార్థులు మెరిట్‌లో సీటు సాధించి, ఆర్థికంగా బలహీన కుటుంబాల నుంచి వచ్చిన వారే ఎక్కువ మంది ఉన్నారని, వీరికి చదువు సులభంగా అందేలా ప్రభుత్వం ఈ కోటాను ఏర్పాటు చేసిందన్నారు, కానీ యూనివర్సిటీ యాజమాన్యం ఈ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ ఫీజును తప్పనిసరి చేసి మేనేజ్‌మెంట్ కోటా విద్యార్థులకు మాత్రం ఈ ప్లేసెమెంట్ సెల్ ఫీజు మినహాయించిందన్నారు. గతంలో రూ.15,000 ఉన్న ఈ ఫీజును ఇప్పుడు రూ.40,000కు పెంచి హైదరాబాద్‌కు చెందిన ఆదియోగి ఎడ్యూవర్స్ అనే ప్రైవేట్ కంపెనీతో ఒప్పందం పేరుతో ఈ డబ్బు వసూలు చేస్తున్నారు. ఇది ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకమని, క్లాసుల్లో విద్యార్థులను బెదిరించి,"ఫీజు కట్టకపోతే ప్లేస్‌మెంట్లు రావు" అని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇదే సమస్య పై ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ కి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధు మూర్తి, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ కి, ఫీజు రెగ్యులేషన్ కమిటీకి ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగిందని, దీనిపై నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విషయంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో విద్యార్థులను తల్లిదండ్రులను ఏకం చేసి మోహన్ బాబు యూనివర్సిటీని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# జీవోను పట్టించుకోని ఎస్వీయూ అధికారులు

### ప్రైవేటు కార్యక్రమాలకు అనుమతి దారుణం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన ప్రాంగణాలను ప్రైవేటు కార్యక్రమాలకు, ప్రైవేటు వ్యక్తులకు కేటాయించడం దారుణమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వర్సిటీల కోకన్వీనర్ అశోక్ కుమార్ మండిపడ్డారు. వర్సిటీకి చెందిన తారకరామా స్టేడియాన్ని అధికారులు ఓ ప్రైవేటు మఠానికి చెందిన వ్యక్తి కార్యక్రమాలకు కేటాయించడంపై ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం గత ఏడాది జనవరిలో ప్రభుత్వ విద్యా సంస్థలకు చెందిన ప్రాంగణాలను ప్రైవేటు కార్యక్రమాలకు అనుమతి ఇవ్వరాదని స్పష్టమైన జీవో ఉన్నప్పటికీ దానిని ఉల్లంఘిస్తూ శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఒక ప్రైవేటు వ్యక్తికి సంబంధించిన మఠానికి కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. వర్సిటీలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సామాజిక సంస్కర్తల




జయంతులు, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, అలాగే విద్యార్థుల సృజనాత్మక సామర్థ్యాన్ని వెలికితీసే కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించేందుకు విద్యార్థి సంఘాలకు మాత్రం అధికారులు అనుమతులు నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన వివక్ష కొనసాగితే భవిష్యత్తులో తీవ్ర ఆందోళన తప్పదని హెచ్చరించారు.

# హిందూ ధర్మ పరిరక్షణే శ్రీరామరక్ష




**నాయుడుపేట,మేజర్ న్యూస్** అతి పురాతనమైన హిందూ ధర్మ పరిరక్షణే దేశానికి శ్రీరామరక్ష అని భారతదేశం మొత్తంమీద లక్షకు పైగా హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్పవిషయమని ఇది హిందువులందరిలోను స్ఫూర్తిని నింపుతుందని శ్రీ వశిష్ఠ ఆశ్రమ శ్రీ లలితపీఠ వ్యవస్థాపక పీఠాధిపతులు పరమ హంస పరివ్రాజక చార్యులు స్వరూపానందగిరి స్వామి అన్నారు. జిల్లా నాయుడుపేటలోని గాంధీ మందిరం వద్ద ఆదివారం సాయంత్రం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ ఆల యంలో పూజలు నిర్వహించి ర్యాలీగా సభా ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. ప్రపంచంలో అత్యంత గొప్ప నాగరికత భారతదేశానిది అని అన్నారు. భారతదేశంలో ఉన్న సనాతన హిందూ ధర్మం గొప్పదనం ప్రపంచానికే తెలిసిందన్నారు. అయితే ఇంత గొప్పదేశంలో పుట్టిన మనకు దేశ ఔన్నత్యం గురించి తెలియదన్నారు. ప్రపంచం బాగుండా లని, అన్ని దేశాలు బాగుండాలని, మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. మహాభారత, భగవద్గీతను చదివి అహింసను వదలాలన్నారు. ప్రపంచ దేశాలకు



ఆదర్శనీయమైన మన సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం మన అందరి కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ధర్మ పరిరక్షణకు ఐక్యంగా ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్వరూపానందగిరి స్వామితో పాటు న్యూఢిల్లీ ఎన్‌హెచ్ఆర్‌సీ సభ్యురాలు విజయభారతి, జాతియ సాహిత్య పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మావుదూరు సూర్యనారాయణమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వరూపానందగిరి స్వామి ప్రసంగించారు.

# వైసిపి మహిళ నాయకురాలు చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం క్షీరసముద్రం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి మహిళ సీనియర్ నాయకురాలు, రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శి రజిని మాతృమూర్తి సిలువమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మరణించడం జరిగింది. ఆదివారం వారి స్వగృహంలో నిర్వహించిన కర్మ క్రియల, ఆరాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి పాల్గొని ఆమె చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి కృషిచేసిన గొప్ప మహిళ నాయకురాలు సిలువమ్మ అని ఆమె సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి, మండల కన్వీనర్ మణి, మాజీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చందు రాజు, ఎంపీపీ సరితా జనార్దన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప, నాయకులు మణి , భూపతిరెడ్డి, ఏ కాపురం, మహేష్, హరి రెడ్డి, అమృతరాజ్, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను శనివారం తిరుపతి అర్బన్ మండలం తహసిల్దార్ సురేష్ నాయక్, డిప్యూటీ తాహసిల్దార్ కిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు దినపత్రిక జమాన్యానికి పాఠకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పట్టణంలో బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం





**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ శ్రీకృష్ణదేవరాయల బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కుప్పం పట్టణంలోని శ్రీ సుజ్ఞానానంద ఆశ్రమంలో బలిజల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుప్పం నియోజకవర్గం లోని నాలుగు మండలాల బలజకుల సంఘం నాయకులు పాల్గొన్నారు. జనవరి 17న శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమం గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి సభ్యులు హాజరయ్యి మంచి గుర్తింపును తెచ్చే విధంగా సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలకు నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బలజకులస్తులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. త్వరలో నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వచ్చి శ్రీ కృష్ణదేవరాయల జయంతి వేడుకలకు ఆహ్వానించడం జరుగుతుందని బలిజ సంఘం పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కొండేపాటి సత్యనారాయణ చౌదరికి మాజీ జెడ్పిటిసి నివాళులు



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్ సోదరులు సత్యనారాయణ చౌదరి భౌతిక కాయానికి చిట్టమూరు మాజీ జెడ్పిటిసి దువ్వూరు భారతమ్మ ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండేపాటి సత్యనారాయణ చౌదరి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారన్న సమాచారం తెలుసుకున్న దువ్వూరు భారతమ్మ ఆయన నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొండేపాటి గంగా ప్రసాద్ తో పాటు సత్యనారాయణ చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీడీపీ చిత్తూరు జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు ఇర్షాద్ తెలిపారు. శనివారం రొంపిచెర్ల మండలంలో దివ్యాంగులకు సొంత ఖర్చులతో వినికిడి యంత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇప్పటికే దివ్యాంగులకు వీల్ చైర్లు, వాకింగ్ స్టిక్స్, వాకర్లు, వినికిడి యంత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరికైనా అవసరమైతే తమను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు ఎస్.మహమ్మదలీ, రొంపిచెర్ల మండల అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్, పులిచెర్ల మండల అధ్యక్షులు రెడ్డి శేఖర్ నాయుడు ఉపాధ్యక్షులు రాజేష్, అడ్వైజర్ ఢిల్లీ బాబు, దివ్యాంగుల సంఘం నాయకులు మహ్మద్ అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన టీచర్స్ అసోసియేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బహుజన టీచర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్, స్టిక్కర్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ బహుజన టీచర్స్ అసోసియేషన్ జాతీయ రాష్ట్ర గౌరవ సలహాదారు గుండ్లపల్లి ఆంజినేయులు ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి బి టి ఏ నాయకులు చిత్తూరు జిల్లా అధ్యక్షులు తేనెబండ్ల విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి, రామమూర్తి, తిరుపతి జిల్లా ట్రెజరర్ వెంకటయ్య, తిరుపతి పట్టణ కార్యదరి గురుస్వామి, పాకాల మండల అధ్యక్షులు జ్యోతి ప్రసాద్, కార్యదర్శి వెంకటాచలం విజయమోహన్, రామచంద్ర, అదికేశవులు, జయబాల, క్రిష్ణమూర్తి, గిరి, గణేష్, తలనీరాం, సుబ్బయ్య, చలపతి, రాజు, నాగరాజు, బాలక్రిష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేడు తడలో ఎమ్మెల్యే పర్యటన



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో సోమవారం సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పర్యటించనున్నారు. తడ ఎంపీడీవో కార్యాలయం నందు తడ కండ్రిగ రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలను అందజేయనున్నారు. కావున పై కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# హిందూ దేవతలను కించపరిస్తే సహించం...

**-నా అన్వేషణ.. అన్వేష్‌ను తక్షణం అరెస్టు చేయాలి**

**-హిందూ సంఘాల నేత బత్తిన మధుబాబు**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** సోషల్ మీడియాలో లైక్ లు,వ్యూస్ కోసం హిందూ దేవుళ్ళు,దేవతలను ఇష్టానుసారం మాట్లాడి కించపరిస్తే సహించమని,తగిన గుణపాఠం చెబుతామని హిందూ సంఘాల నేత బత్తిన మధుబాబు హెచ్చరించారు. నిన్నటి రోజున అన్వేషణ(యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు అన్వేష్ హిందూ దేవతలైన సీతాదేవి,ద్రౌపది అమ్మవారిని అవమానకరంగా ఇష్టారీతిన మాట్లాడటం జరిగింది. దీనిపై స్పందించిన బత్తిన మధుబాబు వివిధ హిందూ సంఘాల నాయకులతో జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి హిందూ దేవతలను అవమానకరంగా మాట్లాడిన (నా అన్వేషణ(యూట్యూబర్ అన్వేష్ ను వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ ఎస్పి సుబ్బరాయుడుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అన్వేష్ ఇతర దేశాల్లో ఉంటూ మన భారత దేశాన్ని కించపరుస్తూ,దేవతలను అవమానకరంగా మాట్లాడటం దుర్మార్గమన్నారు. అతను వాళ్ళ తల్లి, భార్యను కూడా ఇదే విధంగా అవమానకరంగా మాట్లాడతాడా అని ప్రశ్నించారు. ఈమధ్య ప్రతి ఒక్కరికి హిందువుల పైన దాడులు చేయడం, హిందూ దేవాలయాలపై దాడులు చేయడం, దేవుళ్ళ దేవతలను అవమానకరంగా మాట్లాడడం ఫ్యాషన్ అయిపోయిందని మండిపడ్డారు. మనదేశంలో మహిళలను అలాగే దేవతలను అత్యంత గౌరవంగా చూస్తారని,పూజిస్తారని అతను మరచి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. భారతదేశంలో ఎక్కువగా హిందువులు మన భంగాలు చేస్తున్నారని అతను అత్యంత అవమానకరంగా మాట్లాడటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, అతను ఎక్కడున్నా సరే లాక్కొచ్చి అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు హిమవంత్, వెంకట్ రాయల్,కిరణ్ కుమార్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు గణపత్రావ్ జాదవ్, రాజస్థాన్ మంత్రి కృష్ణ కుమార్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్ రావులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి, పట్టువస్త్రంతో సత్కరించారు.

## నేటి నుండి ప్రత్యేక ఆధార్ క్యాంపులు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల ఆధార్ అప్డేట్ కోసం నేటి నుండి ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ తెలిపారు. జనవరి 5 సోమవారం నుండి 9 వ తేదీ శుక్రవారం వరకు ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5 నుండి 15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు (మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ (ఎంబియు) చేయడం, 15–17 ఏళ్ల వయస్సు గల ఇంటర్మీడియట్ విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు హాజరు కావాలంటే ఈ ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి అని అన్నారు. సచివాలయాలలో డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు ఆధార్ క్యాంపులు జరిగే 5 రో జులు పూర్తిగా క్యాంపు విధుల్లోనే ఉండాలన్నారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకుని, విద్యార్థులం దరికీ 100 శాతం బయోమెట్రిక్ అప్డేట్ పూర్త య్యేలా, ఇంటర్నెట్, విద్యుత్, ఇతర సౌకర్యాలు పాఠశాలల్లో ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రధానోపాధ్యా యులు దయచేసి తమ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో ఈ విషయంపై అవగాహన కల్పించి, ఆధార్ బయోమెట్రిక్ పెండింగ్ ఉన్న విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా సహకరించాలని ఎంపీడీవో తెలిపారు.

## విజయవాడ రిలే నిరాహార దీక్షకు తరలిరండి

**– సంఘం నేత చిరంజీవి రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఏపీలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాలు ఉద్యోగులు నెల రోజులుగా చేస్తున్న ఆందోళన కార్యక్రమాలు సమ్మెలు చేస్తున్న ప్రభుత్వం కానీ ప్రభుత్వ తరపు అధికారులు కానీ కనీసం చర్చలకు పిలవలేదు. కనుక యూనియన్లు ఐక్యవేదిక జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 5 వతేదీ నుండి 9 వతేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేయాలని నిర్ణయించడం జరిగింది. కావున ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని సహకార సంఘం ఉద్యోగులు ఈ నెల 6న జరిగే రిలే నిరాహార దీక్షకు అందరు ఉద్యోగులు విజయవాడకు తరలి రావలసిందిగా తిరుపతి జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పప్పు చిరంజీవి రెడ్డి తెలియజేశారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అందుల సృష్టికర్త వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన పూర్తి ప్రదాత లూయిస్ బ్రెయిలీ 217 జయంతి వేడుకలు విశ్వచేయూత దళైండ్ వెల్ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ భవన్లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి శాప్ చైర్మన్ రవి నాయుడు సతీమణి అనిమిని హిమబిందు హాజరై లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా 200 మంది అంధ విద్యార్థులకు దుస్తులు, చలికి బెడ్ షీట్లు ఆమె పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిభతో అంధ విద్యార్థులు అంగవైకల్యాన్ని జయించిన లూయిస్ బ్రెయిలీ ఆశయాలను ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వచేయూత అందుల సహకార సంఘం అధ్యక్షులు మునిరత్నం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్, రంజిత్, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి శశిధర్, చిన్నారి భరోసా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ విజి. ప్రేమ్‌నాథ్, టాలెంట్ స్కేటింగ్ అకాడమీ అధ్యక్షులు జి.ప్రతాప్, డాక్టర్ చలపతి, కేఎస్ ఆశ్వర్య, నవజీవనం చైర్మన్ ప్రదీప్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, మధుసూదన్ మురళి పాల్గొన్నారు.

## క్రీడా రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



**– ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటాను 3% పెంచిన కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే గాలి భాను**

**నగరి, మేజర్‌న్యూస్:** క్రీడలను ప్రోత్సాహించడానికి దామినేడు వద్ద స్పోర్ట్స్ సిటీ నిర్మాణంకు 28 ఎకరాలు ఉచితంగా కేటాయించిన ప్రభుత్వం నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నగరి లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నగరి మున్సిపాలిటీలోని స్థానిక డిగ్రీ క్రీడా మైదానంలో జరిగిన నగరి 11వ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, క్రికెట్ పోటీలు ప్రారంభించిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.

## సావిత్రిబాయి పూలేకి బీసీ విద్యార్థులు నివాళి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సావిత్రిబాయి పూలేకి బీసీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. పద్మావతి మహిళా వర్సిటీ సీతమ్మ నగర్‌లో సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహానికి బీసీ విద్యార్థి విభాగం సంఘ నాయకులు, బీసీ విద్యార్థులు, బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.భాస్కర్ యాదవ్, తిరుపతి జిల్లా అధ్యక్షులు తిరుమలేష్ పాల్గొని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి గల నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు. వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను బీసీ సంఘ నేతలు, బీసీ విద్యార్థి సంఘాల నేతలు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు, మహిళా వర్సిటీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పాఠశాల భవనం పైనుంచి కింద దూకేసిన ఇంటర్ విద్యార్థిని

**విద్యార్థినికి రెండు కాళ్లు, తలకు తీవ్ర గాయాలు**

**కేసును దర్యాప్తు చేస్తున్న నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు**






**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని అనపగుంట గ్రామానికి సమీపంలో ఉన్న కేజీబీవీ బాలికల పాఠశాల నందు శనివారం రాత్రి ఇంటర్మీడియట్ ద్వితీయసంవత్సరం చదువుతున్న ఇరకం వెంకట లక్ష్మమ్మ(16) బాలిక పాఠశాల మొదటిఅంతస్తు భవనం నుండి కిందకు దూకడంలో ఆ బాలికకు రెండు కాళ్లు, తలకు బలమైన గాయాలయ్యాయి. విషయం గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే బాలికను సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం బాలిక పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైనవైద్యం కోసం తిరుపతి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ బాలికకు డాక్టర్లు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. విషయం తెలుసుకున్న తడ ఎస్ఐ కే.కొండప్పనాయుడు పాఠశాలకు వెళ్లి పరిశీలించి సూళ్లూరుపేట సిఐకి సమాచారం అందించారు వెంటనే సూళ్లూరుపేట సిఐ ఎం మురళీకృష్ణ సంఘటనస్థలానికి చేరుకొని పరిశీలించి నాయుడుపేట డిఎస్పికి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ చెంచుబాబు హుటాహుటిన తడ కేజీబీవీ పాఠశాలకు చేరుకొని అక్కడ పరిశీలించి విద్యార్థిని ఎక్కడనుండి ఎందుకు దూకింది అని పాఠశాల ఉపాధ్యాయురాలను అడిగి తెలుసుకుని రాత్రి సమయంలో డ్యూటీలో ఉన్న ఉపాధ్యాయురాలను విచారించారు. విద్యార్థినికి ఎలాంటి ప్రాణాపాయం లేదని తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ చెంచుబాబు తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న మన శంకర వరప్రసాద్ గారు చిత్ర బృందం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని శంకర వరప్రసాద్ గారు చిత్ర బృందం సభ్యులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి, రామజోగయ్య శాస్త్రిలు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల అనిల్ రావిపూడి మాట్లాడుతూ 12 వ మన శంకర వరప్రసాద్ గారు సినిమా విడుదల సందర్భంగా శ్రీవారి ఆశీస్సుల కోసం తిరుమలకు వచ్చామన్నారు. తిరుపతిలో 4 గంటలకు ట్రైలర్ లాంచింగ్ ఈవెంట్ ఉందని తెలిపారు. ప్రేక్షకులను ఎక్సైట్ అయ్యేలా చేస్తామని, ఈ ఏడాది సంక్రాతికి మా సినిమాకు వచ్చి ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు.



# ఖాదీ మహోత్సవంలో గుమ్మడిపూడి కళాసృష్టి అద్భుతాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విజయవాడ మహానగరం మేదిస్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఖాది మహోత్సవ ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శన ప్రారంభించుటకు కేశనేని శివనాథ్ (చిన్ని) ఎంపీ విచ్చేశారు. వారి చేతులు మీదుగా ఈ యొక్క ప్రదర్శన ప్రారంభించడం జరిగింది. ఈ ప్రదర్శనలో భారతదేశ నలుమూలల నుంచి ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు ఉత్పత్తులను, చేతివృత్తి హస్తకళలను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీకాళహస్తి నుండి కలంకారి, కొయ్య బొమ్మలు ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన యొక్క ముఖ్య ఉద్దేశం కళాకారులు తయారు చేసినటువంటి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్మే విధంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శన లో సుమారుగా 100 స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శన ఉదయం 10 గంటలు నుండి రాత్రి 9 వరకు జరుగుతుంది. ఈ అవకాశాన్ని విజయవాడ మహానగర ప్రజలు సద్వినియోగం చేసుకొని ఖాదీగ్రామీణ పరిశ్రమలు, వివిధ రకాలైనటువంటి చేనేత ఉత్పత్తులను, హ్యాండీక్రాఫ్ట వస్తువులను కొనుగోలు చేసి కళాకారుల అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరారు. ఈ యొక్క ప్రదర్శనలో కేశినేని నాని లోకసభ సభ్యుని దృశ్యాలువతో కప్పి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి శ్రీకాళహస్తిలో తయారు చేస్తున్నటువంటి కొయ్య బొమ్మలను కలంకారి ఉత్పత్తులను చూపించారు. వారు అక్కడ ఉన్నటువంటి ఉత్పత్తుల్లో అంతా కూడా పరిశీలించి కాళహస్తిలో తయారు చేస్తున్నటువంటి పోయే బొమ్మలు, కలంకారి కళలు అద్భుతంగా ఉన్నాయని ప్రశ్నించడం జరిగింది.



# పుంగనూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కర్నూల్ రేంజ్ డిఐజి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని పుంగనూరు పోలీస్‌స్టేషన్‌ను కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా పుంగనూరు చౌడేపల్లి సర్కిల్ గతంలో చిత్తూరు జిల్లాగా ఉండేదని ప్రస్తుతం అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లి హెడ్ క్వార్టర్‌గా బదిలాయించడం జరిగిందని. ఇది అంతా కూడా కర్నూల్ రేంజ్ పరిధిలోకి వస్తుందని అందులో భాగంగా ఈ కొత్తగా కలిసిన నాలుగు మండలాలపై అవగాహన కలిగి ఉండడానికి ఇక్కడికి రావడం జరిగింది అన్నారు. సదుం ,చౌడేపల్లి పోలీస్ స్టేషన్ లను విజిట్ చేశామని అలాగే పుంగనూరు పోలీస్ స్టేషన్ కు వచ్చామన్నారు .పుంగనూరు సిఐ చౌడేపల్లి సి ఐలతో ఇక్కడ స్థితిగతుల పై సూచపాయంగా తెలుసుకున్నామన్నారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరత ఉందని ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. రోడ్లు మలుపులు ఎక్కువ ఉన్నాయని రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయని మలుపుల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. పుంగనూరు పరిసర ప్రాంతాలలో సారాయి తయారీ ఎక్కువగా జరుగుతుందని వాటి మీద నిఘా ఏర్పాటు చేసి రూపుమాపటానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గంజాయి కూడా బయట ప్రాంతాల నుండి పుంగునూరు పరిసర ప్రాంతాలకు వస్తున్నదని దాన్ని కూడా కట్టడి చేస్తామన్నారు.



# వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలను తిరుపతి జిల్లాల్లో చేర్చాలి : జనసేన డిమాండ్

**వెదురుకుప్పంలో నిరసన దీక్ష**

**నిరసన దీక్షకు పలు సంఘాలు మద్దతు**

**టిడిపి,వైసిపి, బిజెపి నేతల సంఘీభావం**

**నిరసన దీక్షలో ఉన్న యుగంధర్‌కు యువత మద్దతు**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జనసేనపార్టీ జీడీ నెల్లూరు ఇన్చార్జ్ డా. యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో ఆదివారం కూటమి నేతలతో కలిసి వెదురుకుప్పం మండల కేంద్రం కూడలిలో నిరసన దీక్ష చేపట్టారు. నిరసనదీక్షలో యుగంధర్ మాట్లాడుతూ వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలను తుడా పరిధిలో ఉన్న తిరుపతి జిల్లాలో చేర్చాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను లేవనెత్తితేగత పాలనలోని ప్రతిపక్ష హెూదాలో ఉన్న మాపై అక్రమకేసులను వైసీపీ నాయకులు బనాయించారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం స్వలాభం కోసమే ఈ సాహసం చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతాపార్టీ కూటమి నాయకులు అండగా నిలుస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో బాదుడే బాదుడు కార్యక్రమాలలో మంత్రి లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇది మంచి ప్రభుత్వం కాబట్టి వెదురుకుప్పం, కార్వేటినగరం మండల ప్రజల అవసరం, అత్యవసర విజ్ఞప్తిని స్వీకరించి ఈరెండు మండలాల ప్రజలకు మంచి జరగడానికి సహకరించాలని ఆయన ఆకాంక్షంచారు. మంచి ప్రభుత్వంలో వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాల ప్రజలకు మంచి జరిగేంతవరకు మా నిరసనదీక్ష కొనసాగుతుందన్నారు. యుగంధర్ చేపట్టిన నిరసన దీక్షకు రెండు మండలాల నుండి పలు సంఘాల నేతలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుగంధర్ పొన్న సతీమణి, వీరమహిళ చామంతి, జనసేనపార్టీ ఆరు మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.






# రాయుడు హత్య కథా చిత్రంలో నిర్దోషులుగా బయటకు వస్తాం

**జనసేన పార్టీ మాజీ నేత కోట చంద్రబాబు వెల్లడి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి జనసేన పార్టీ బహిష్కరణకు గురైన నియోజకవర్గం జనసేన మాజీ ఇంచార్జి వినుత కోటా మాజీ డ్రైవర్ రాయుడు హత్య కథా చిత్రంలో పాత్రదారులు, సూత్రదారులు ఎవరినేది త్వరలో తేలుతుందని, తాము రాయుడుని హత్య చేయలేదని వినుత కోట భర్త చంద్రబాబు వీడియో ద్వారా మీడియాకు వెల్లడించారు. అసలు తాము రిమాండ్‌కు వెళ్ళక ముందే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టడమే వినుత కోట దంపతులకు బెయిల్ మంజూరు కావడానికి ఆధారమన్నారు. ఈ హత్యా నేరం తమపై మోపడానికి శ్రీకాళహస్తి పట్టణం వన్‌టౌన్ సిఐ గోపి తమిళనాడు పోలీసులతో మంతనాలలో అంతారార్ధం ఏమిటో. తెలియాల్సి ఉందన్నారు. తమ డ్రైవర్ ఎవరో తెలియదని ఒకసారి, తనకు తమ్ముడు లాంటి వాడని ఒకసారి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వెల్లడించడం చూస్తే రాయుడు హత్య కేసులో వివరాలు స్పష్టం అవుతాయని, తమకు ఇప్పటి వరకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వ్యక్తిగతడ్రైవర్ ఎవరన్నది తెలియదన్నారు. అంతే కాకుండా రాయుడు అంత్యక్రియలను తన సొంత డబ్బులతో చేస్తామని, తానే స్వయంగా రాయుడు అంత్యక్రియల్లో పాల్గొంటానని చెప్పిన ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఎందుకు రాయుడు అంత్యక్రియలకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అయితే చేయనినేరానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్‌కేసులో ఎలా నిర్దోషిగా వచ్చారో అదే తరహాలో రాయుడు హత్య కేసులో వినుత కోటా చంద్రబాబులు నిర్దోషులుగా బయటకు వస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గుమ్మడి కాయలు దొంగ ఎవరంటే ఎందుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే భుజాలు తడుముకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యేపై హత్యా నేరం విమర్శలుపై రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎందుకు స్పందించలేదని రాయుడు హత్య కేసుపై సిబి, సిఐడి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి నుంచి 150కిలోమీటర్లు దూరంలో అదీ పది సిసి కెమెరాలు వున్న చోట రాయుడు శవం వేయడం చూస్తే 5 వతరగతి చదివిన పిల్లోడికి కూడా అర్థం అవుంది ఈ హత్య ఎంత ప్రణాళిక బద్దంగా చేశారో అని అనుమానం వ్యక్తం చేశారు. ఒక మహిళను రాజకీయ సమాధి చేయడానికి ఇంత కుట్ర. పన్నడం అవసరమా అన్నారు. రాయుడు హత్య కేసు విచారణలో ఉందని, ఇంతకంటే తామేమీ మాట్లాడం మంచిది కాదన్నారు. త్వరలో రాయుడు హత్య కేసు గురించి పూర్తి వివరాలతో మీడియా ముందుకు వస్తామన్నారు. తమిళనాడు పోలీసులు అన్నీ కోణాలల్లో ఈ కేసును విచారిస్తూ వున్నారని, నిజాలు బయటకు వస్తాయని, రాయుడు హత్య కేసు నుంచి తాము నిర్దోషులుగా బయటకు వస్తామని, తమకు జనసైనికులు మద్దతు పుష్కళంగా ఉందని, ప్రజా క్షేత్రంలో మళ్ళీ రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాయుడు హత్య కేసులో అన్నీ ట్విస్టులే. రాయుడు హత్యకేసులో లోగుట్టు ఏమిటనేది త్వరలో బయటపడే అవకాశముందన్నారు.

# నాయుడుపేటలో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

(మొదటి పేజీ తరువాయి)

ఈ బియ్యం తరలింపు అడ్డుకునేందుకు ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రత్యేక అధికారులు, పోలీసులకు అధికారం ఉన్నా గోప్యంగా దందా సాగుతుంది. అక్రమార్కులు దొరికితే దొంగలు, లేని పక్షంలో లక్షల సంపాదనతో దొరలు అన్న చందంగా పరిస్థితి మారింది. నాయుడుపేట మండలంలోని గాంధీమంరం, పిచ్చిరెడ్డి తోపు, బీడీ కాలనీ, తుమ్మూరు, మాలయ కోట, రజక కాలనీ, రాజగోపాలపురం, బేరిపేట, అగ్రహార పేట, పండ్లూరు, విన్నమాల, పోగొట్టం,తదితర గ్రామాలో రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం టన్నుల కొద్దీ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోంది. ప్రధానంగా నాయుడుపేట పట్టణం నుంచి పెద్ద మొత్తంలో టన్నులకు ఉంది రేషన్ బియ్యాన్ని నెల్లూరులోని ఓ రైస్ మిల్లుకు అక్రమ రేషన్ బియ్యంని తరలించేస్తారు. ఈ మాఫియా. నాయుడుపేట పట్టణానికి చెందిన పలువురు యథేచ్ఛగా రేషన్ బియ్యం వ్యాపారం కొనసాగిస్తున్నారు. వీరు పగలు, రాత్రి వేళల్లో బియ్యాన్ని బొలెరో వాహనాల్లో సరిహద్దు దాటిస్తున్నారు. అయినప్పటికీ కనీసం పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ రేషన్ మాఫియా విజిలెన్స్ అధికారులకు, సివిల్ సప్లై అధికారులకు ప్రతి అధికారికి లక్షల్లో డబ్బులు ఇస్తున్నామని మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని మమ్మల్ని ఆపేయ్ వాడే లేరని బహిరంగ చెబుతున్నారు. నాయుడుపేట పట్టణంలోని కొంతమంది రేషన్ మాఫియా గుప్పెట్లో ఉంది. చిరు వ్యాపారులు నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని నెల్లూరులోని ఓ రైస్ మిల్లుకు సరఫరా చేస్తున్నారు. అయితే పలుశాఖల అధికారులను మేనేజ్ చేస్తున్న ఆ మాఫియా నిరాటంకంగా ఈ బియ్యాన్ని సరిహద్దు దాటిస్తున్నారు. ఇదంతా బహిరంగంగా కొనసాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. కోట్ల రూపాయలు విలువచేసిన రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్న కనీసం నిఘా వ్యవస్థలు కూడా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి రేషన్ బియ్యంమాఫియాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. నెల్లూరు నగరంలో కీలకంగా ఓ మిల్‌నెల్లూరు నగరంలో ఉన్న ఓ రైస్‌మిల్ నాయుడుపేట పట్టణం నుంచి చుట్టుపక్కల మండలాల నుంచి పీడీఎస్ బియ్యం నేరుగా ఆ మిల్‌కే చేరుకుంటుం. పదులు, వందల కేజీలు కాదు ఏకంగా వేలటన్నుల్లో బియ్యం చేరుకుంటోందని సమాచారం. నెల్లూరులో ఓమిల్ ఇందుకు ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇక్కడ ఆ బియ్యాన్ని పాలిష్ చేయించి తిరిగి తిరుపతి, నెల్లూరు, తమిళనాడు, కర్ణాటక అక్రమంగా రవాణా చేస్తుంటారు. అక్కడ మంచి ధరకే విక్రయించి బాగానే సొమ్ము చేసుకుంటారని తెలుస్తోంది. చాలా సందర్భాల్లో రాత్రి సమయాల్లో పాలిష్ చేస్తుంటారని సమాచారం. ఆ మిల్ నుంచి జిల్లా సరిహద్దు దాటే వాహనాలు నేరుగా వెళ్తాయనే ప్రచారం ఉం. ఆ స్థాయిలో విజిలెన్స్, సివిల్ సప్లై, పోలీసులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంకి ముడు పులు అందుతాయని సమాచారం. దీనికితోడు ఈ అక్రమ వ్యాపారం బయటకు పొక్కకుండా ఉండేందుకు కొన్ని వర్గాలకు సైతం ఆమ్యామ్యాలు అందుతాయట. దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. రేషన్ మాఫియా, ఆ మిల్ నిర్వాహ కులకు ఆదాయం ఏస్థాయిలో వస్తోందో.

### మూలాలను గుర్తించడంలో అధికారులువిఫలం

నాయుడుపేట పట్టణంలో పీడీఎస్ బియ్యం రవాణా యదేచుగా జరుగుతూనే ఉం. కొన్ని సందర్భాల్లో బియ్యం పట్టుబడినా, సంబంధిత వారు అరెస్టయినా అక్రమ రవాణా ఆగడం లేదు. దీనికి ప్రధాన కారణం అసలైన మూలాలను పట్టుకోలేకపోవడమేనని తెలుస్తోం. ఇందులో విజిలెన్స్, సివిల్ సప్లై, విఫలమవుతున్నారనే విమర్శలున్నా యి. విజిలెన్స్, సివిల్ సప్లై, ఇన్ని విభాగాలు దృష్టి సారిస్తున్నా బియ్యం అక్రమ రవాణాను నియంత్రించలేకపోతున్నారు. ప్రతి మండల పరిధిలో ఇద్దరి నుంచి ఐదుగురి వరకు క్షేత్రస్థాయిలో పీడీఎస్ బియ్యం సేకరించి విక్రయి స్తున్నట్లు సమాచారం. వారి నుంచి పెద్ద మొత్తంలో నెల్లూరులోని ఓ రైస్‌మిల్లుకు కోట్ల రూపాయలు విలువచేసే రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరెవరు బియ్యాన్ని సేకరించి, అమ్ముతుంటారో విజిలెన్స్, సివిల్‌సప్లైకి స్పష్టంగా తెలుసు. కానీ వారందరూ యథేచ్ఛగా విక్రయాలు చేస్తున్నా పట్టించుకోకపోవడానికి ముడుపులు అందుతుండటమే కారణమని తెలుస్తోంది. మరి ఆ పైసలు ముట్టకుండా విజిలెన్స్, సివిల్ సప్లై , ఎప్పుడు నిఘా పెడతారో వేచి చూడాల్సిందే.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అందుల సృష్టికర్త వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన పూర్తి ప్రదాత లూయిస్ బ్రెయిలీ 217జయంతి వేడుకలు విశ్వచేయూత ద బ్లైండ్ వెల్ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ భవన్లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి శాప్ చైర్మన్ రవినాయుడు సతీమణి అనిమిని హిమబిందు హాజరై లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 200 మంది అంధవిద్యార్థులకు దుస్తులు, చలికి బెడ్ షీట్లు ఆమె పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిభతో అంద విద్యార్థులు అంగవైకల్యాన్ని జయించిన లూయిస్ బ్రెయిలీ ఆశయాలను ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వచేయూత అందుల సహకార సంఘం అధ్యక్షులు మునిరత్నం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్, రంజిత్, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి శశిధర్, చిన్నారి భరోసా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వి.జి.ప్రేమ్ నాథ్, టాలెంట్ స్కేటింగ్



అకాడమీ అధ్యక్షులు ప్రతాప్, డాక్టర్‌చలపతి, కేఎస్ ఆశ్చర్య, నవజీవనం చైర్మన్ ప్రదీప్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, మధుసూదన్ మురళి పాల్గొన్నారు.



## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వడమాలపేట మండలంలోని అంకాలమ్మ ఆలయ ట్రస్టు చైర్మన్ టి.పీతాంబరం ఆచారి అనే భక్తుడు ఆ ఆలయ ట్రస్టు తరఫున టీటీడీ శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు ఆదివారం రూ.10,01116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈఓ క్యాంపు కార్యాలయంలో అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు.

## 6, 7న మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జిసిఎస్‌కే తిరుపతి జిల్లా పర్యటన

**ఎఎస్ఎల్‌లో భాగంగా ముందస్తు భద్రతా ఏర్పాట్లపై సమీక్షించిన జాయింట్ కలెక్టర్, ఎస్పీ**

**మారిషస్ దేశాధ్యక్షులు వారి పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావు ఉండరాదు**

**ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య**

**పక్కాగా బందోబస్తు నిర్వహణ: ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఈ నెల 6,7వ తేదీలలో మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జిసిఎస్‌కె రెండు రోజుల పర్యటన భాగంగా తిరుపతి,తిరుమల శ్రీకాళహస్తి పర్యటన సందర్భంగా ముందస్తు సెక్యూరిటీ ఏర్పాట్లపై సమావేశమైన జాయింట్ కలెక్టర్ (ఇంచార్జి) ఎన్.మౌర్య, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పాల్గొన్నారు. ఆవారం రేణిగుంట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన



ముందస్తు భద్రతా శ్రేణి లైజన్ (ఎఎస్ఎల్) అధికారుల సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడుతో కలిసి సమీక్ష నిర్వహించి ప్రముఖుల పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇంచార్జి జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ ఈ నెల 6,7 తేదీలలో మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జిసిఎస్‌కె తిరుమల తిరుపతి పర్యటన నేపథ్యంలో వైద్యఆరోగ్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, సేఫ్‌రూమ్, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌లు, అవసరమైన రక్త గ్రూపులు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అగ్నిమాపకశాఖ ఫైర్ ఇంజిన్‌లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖులకు అందించే ఆహారాన్ని నిబంధనల మేరకు పరీక్షించాలన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ విద్యుత్‌అంతరాయం లేకుండా చూడాలన్నారు. కాన్వాయ్ వాహనాలు మంచి కండీషన్‌లో ఉండేలా ముందుగానే పరిశీలించాలన్నారు. ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ పోలీస్‌శాఖ తరపున బందోబస్తు కట్టుదిట్టంగా ఉండాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ అధికారి నాగబాబు అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, శ్రీనివాసరావు, నాగభూషణరావు, వెంకటరాముడు, శ్రీకాళహస్తి ఆర్‌డీఓ భానుప్రకాష్ రెడ్డి, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, సీఐఎస్ఎఫ్ అధికారి అనురాగ్‌యాదవ్, ఐబీ అధికారి శిరీషా, డీఎస్పీలు రామకృష్ణాచారి, చంద్రశేఖర్, భక్తవత్సలం, రామకృష్ణ, చిరంజీవి, ప్రసాద్, రాంబాబు, అంకారావు, వెంకటనారాయణ, డీఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, ఫుడ్‌సేఫ్టీ అధికారి జగదీష్, డీఐపీఆర్ఓ గురుస్వామి చెట్టి, రేణిగుంట తహాశీల్దార్ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వేడుకగా జల్లికట్టు సంబరాలు... పలువురికి స్వల్ప గాయాలు

**గట్టి బందోబస్తును ఏర్పాటు చేసిన పోలీసులు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సంక్రాంతిపండుగకు జరుగు జల్లికట్టు సంబరాలు చంద్రగిరి మండలంలో ముందే వచ్చాయి. ఆదివారం చంద్రగిరి మండలం చిన్నరామాపురం గ్రామంలో ఈ వేడుకలు వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జల్లికట్టు సంబరాలు జరపడం ఆనావాయితి. జల్లికట్టు నిర్వహించడం చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతీక. చంద్రగిరి రామచంద్రాపురం మండలాల్లో అత్యధికంగా జల్లికట్టును నిర్వహిస్తారు. ఇప్పటికే చంద్రగిరి మండలంలో రాయిలపురం, కొత్తశానంబట్లలో జల్లికట్టును నిర్వహించారు. ఆదివారం చిన్న రామాపురంలో పశువుల కొమ్ములను అందంగా అలంకరించి వాటి కొమ్ములకు చెక్కపలకలు, టవళ్ళు, ఇతర బహుమతులు కట్టారు. పశువుల కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొనేందుకు ఇతర గ్రామాల నుంచి యువకులు పెద్దసంఖ్యలో హాజరైయ్యారు. పండుగను తిలకించేందు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చారు. చూట్టు ప్రకల గ్రామాల నుంచి గ్రామస్తులు పెద్ద ఎత్తున పశువులను తీసుకువచ్చారు. పశువులను ముస్తాబు చేసిన తర్వాత ఉత్సహంగా గ్రామ యువకులు పశువులను యువకులపై



వదలిపెట్టారు. పశువులను నిలువరించేందుకు యువకులు కొంత ఇబ్బంది పడ్డారు. ఈతరుణంలో పలువురి యువకులకు గాయాలైయ్యాయి. కొంతమంది పశువులను నిలువరించి, వాటి కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొని విజయ గర్వంతో కేరింతలు కొట్టారు. కొన్ని పశువులు యువకులను తప్పించుకొని పరుగులు పెట్టడంతో పశువుల యాజమానులు పశువులకు జేజేలు చెప్పారు.

**పలువురికి గాయాలు...** చిన్నరామాపురంలో జరిగిన జల్లికట్టు సంబరాలలో నిలువరించే ప్రయత్నంలో పలువురి యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన యువకులను స్థానికులు ప్రథమ చికిత్స చేయించి చంద్రగిరి నారావారిపల్లి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఎవరికి ప్రమాదం లేకపోవడంతో ప్రశాంతంగా జల్లికట్టును నిర్వహించారు.

**పోలీసు గట్టి బందోబస్తు...** జల్లికట్టు నిర్వహించిన చిన్నరామ్మాపురంలో చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందుగా పోలీసులు జల్లికట్టి నిర్వహించకూడదని చెప్పినప్పటికీ సాంప్రదాయంగా నిర్వహించే



జల్లికట్టును గ్రామస్తులు నిర్వహించారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ముందస్తుల భాగంగా 108ను కూడా చిన్న రామపురంలో ఉంచారు.

## ఓంశక్తి భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు 28వ డివిజన్ వినాయకపురం, గుడిపాల మండలం పరిధిలోని చెరుకూరి కండిగ గ్రామానికి చెందిన ఓంశక్తి మాలధారణ భక్తులు మేల్మరువత్తూరు వెళ్ళి రావడానికి జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ః ఆధ్వర్యంలో రెండు ఉచిత బస్సును ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి ఈ బస్సులను కూటమి పార్టీల నాయకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓం శక్తి భక్తులు మాట్లాడుతూ, గత మూడేళ్లుగా తమ యాత్రకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న సంస్థ ఛైర్మన్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌కి, అలాగే సంస్థ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## ఎస్ ఆర్ డిఫెన్స్ అకాడమీలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన సదస్సు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి లోని రోడ్డు భద్రత వారోత్సవాలు 2026 ఎస్ ఆర్ డిఫెన్స్ అకాడమీలో రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.,ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు,రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ట్రాఫిక్ నియంత్రణ విధానం,రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలు, చట్టాలపై విస్తృత అవగాహన మొదలగు అంశాలపై కల్పించడం జరిగింది. అలాగే, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ స్వీయ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని, ముఖ్యంగా యువత రోడ్డు భద్రతపై బాధ్యతాయుతమైన దృక్పథం కలిగి ఉండాలని విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., సందేశం ఇస్తూ ప్రతి రోడ్డు ప్రమాదం నివారించదగినదే. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చు. ప్రజలందరూ, ముఖ్యంగా యువత, రోడ్డు భద్రతను తమ జీవితంలోని ముఖ్యమైన భాగంగా తీసుకోవాలి అని సందేశం ఇచ్చారు.ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏ. సంజీవ కుమార్,ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, తిరుపతి నిర్వహించారు.

## రిపబ్లిక్ డే పరేడ్‌కు తిరుపతి ఎన్సీసీ విద్యార్థులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఢిల్లీ వేదికగా ఈనెల 28వ తేదీన రిపబ్లిక్ డే సందర్భంగా జరగనున్న ప్రతిష్టాత్మ పరేడ్ కు తిరుపతి ఎన్సీసీ 2ఏ ఆర్ అండ్ వీ రెజిమెంట్ కు చెందిన ముగ్గురు ఎన్సీసీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో బీకాం మూడవ సంవత్సరం చదువుతున్న బి ఆనంద్, టి త్రివేణితో పాటు వెటర్నరీ కళాశాలల్లో ఫైనల్ ఇయర్ బీవీఎస్సీ చదువుతున్న దినేష్ కుమార్ ఉన్నారు. హార్స్ డింగ్లో పలు విభాగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. రిపబ్లిక్ డే పెరేడ్ ఎంపికకు నిర్వహించిన పలు రకాల పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన వీరు పలు జాతీయ స్థాయి పోటీలలో సత్తా చాటి అవార్డులు గెలుచుకున్నారు. ఎన్సీసీ అధికారుల అత్యుత్తమ శిక్షణే మమ్ములను ఈ స్థాయికి చేర్చిందని పెరేడ్ కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.

## జిల్లా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులుగా తహసీల్దార్ ఏకగ్రీవం



**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు గల ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ ఆఫీస్ భవనం నందు ఆదివారం జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ సర్వీస్ ఎన్నికలలో తిరుపతి జిల్లా అధ్యక్షులుగా తాసిల్దార్ శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉ తిరుపతి డివిజన్ అధ్యక్షులు గూడాల చంగల్ రాయులు వీఆర్వో అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా కప్పి బొకే ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ అధ్యక్షులు శంకరయ్య శివకుమార్ పాల్గొనడం జరిగినది.

## ఢిల్లీ బాబును పరామర్శించిన కాసరం రమేష్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బాలు ఢిల్లీ బాబు అనారోగ్యంతో చెన్నై హాస్పిటల్‌లో ఏడమ కాలు చికిత్స చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారి ఇంటికి వెళ్లి ఢిల్లీబాబును తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, రాకేష్, ఎంపి శీను, తుమ్మ బాల,కంఠ సుబ్రహ్మణ్యం, శరవణ, కుమార్, పెంచలయ్య, తదితరులు పరామర్శించడం జరిగింది.

## ఎమ్మెల్యే చొరవతో రూ.15 లక్షల సిసి,రోడ్డు

**- అభివృద్ధి బాటలో కూటమి ప్రభుత్వం**



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని రామభద్రాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని దాయంవారిపల్లిలో నాడు-నేడు కార్యక్రమం కింద సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలో రహదారి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ చొరవతో ఈ అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డు పనులు పూర్తయ్యాక గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభమవుతాయని అధికారులు తెలిపారు. స్థానిక సర్పంచ్ గోళ్ళ హరిణి హేమాద్రి నాయుడు పర్యవేక్షణలో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ నాయకులకు కార్మిక యూనియన్ ఘన సత్కారం



**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజక వర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, మాజీ ఎంపిటిసి ఉమాపతి లను ఆదివారం స్థానిక కార్మిక యూనియన్ నేతలు ఘనంగా సత్కరించారు.కుప్పం పట్టణంలోని బైపాస్ రోడ్డులోని చంద్రన్న కార్మికుల భవనంలో కార్మికులు నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిలుగా కుప్పం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, మాజీ ఎంపిటిసి ఉమాపతిలు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# అంధులకు అక్షర జ్ఞానం నేర్పిన ఘనత లూయిస్ బ్రెయిలీదే

**- విభిన్న ప్రతిభావంతుల వయో వృద్ధుల శాఖ ఏ డి వినోద్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అంధులకు చదవడం, రాయడం వంటి అక్షర జ్ఞానాన్ని అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల శాఖ ఏడి వినోద్ అన్నారు. లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి సందర్భంగా ఆదివారం చిత్తూరు నగరం లోని స్థానిక కట్ట మంచి చెరువు కట్టపై గల పార్కు లో బ్రెయిలీ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం జాతీయ అంధుల సంఘం అధ్యక్షులు మణి గండన్, ప్రధాన కార్యదర్శి భూపతి, సంఘం నాయకులు ఢిల్లీ బాబు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడి వినోద్ మాట్లాడుతూ బ్రెయిలీ లిపి ఆవిష్కరణతో అంధుల విద్యారంగంలో విప్లవాత్మక మార్పు వచ్చిందన్నారు. అంధులు విద్యాభ్యాసం చేయడమే కాకుండా స్వావలంబన సాధించేందుకు బ్రెయిలీ లిపి దోహదపడిందని తెలిపారు. నేటికీ ప్రపంచవ్యాప్తంగా అనేక భాషల్లో బ్రెయిలీ లిపి వినియోగంలో ఉండటం లూయిస్ బ్రెయిలీ సేవలకు నిదర్శనమన్నారు. సంకల్ప శక్తికి చిరస్మరణీయ ప్రతీక చిన్న వయసులోనే చూపు కోల్పోయినా, అంధుల కోసం ప్రత్యేక లిపిని రూపొందించి ప్రపంచానికే దారి చూపిన వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని, ఆయన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగవ డివిజన్ ఇన్చార్జి నాగలక్ష్మి, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, జాతీయ అందుల సంఘం సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు శ్రీకాళహస్తి మండలానికి తహసిల్దార్‌ని నియమించండి

**- వైకాపా మాజీ అధ్యక్షులు బర్రి హేమభూషణ్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కలెక్టర్ సార్ శ్రీకాళహస్తి మండలానికి తహసిల్దార్ ను నియమించాలని శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండలం అధ్యక్షుడు, తొండమాన్ పురం సర్పంచ్ బర్రి హేమభూషణ్ రెడ్డి కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన తొండమాన్ పురంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాళహస్తి మండలం అతి పెద్ద మండలమని చెప్పారు. పెద్ద మండలానికి తాసిల్దార్ లేకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి మండలానికి తహసిల్దార్ నియామకం ఎప్పుడు జరుగుతుందో ఆ సర్వేశ్వరునికి తెలియాలని మండల ప్రజలు వాపోతున్నారని ఆయన పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలు కాలంలో ఇప్పటికే ఇద్దరు తహసిల్దార్లు వెళ్లిపోయారని చెప్పారు. ఇలా తహసిల్దార్ వెళ్లిపోవడం వలన మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. తాసిల్దార్లు వెళ్లిపోయినప్పుడు తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డీటీలను ఇంచార్జ్ తాసిల్దారులుగా నియమించి మమా అనిపిస్తున్నారని వాపోయారు.కార్యాలయంలో ఉన్న డిప్యూటీ తాసిల్దారులు కేవలం ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మంజూరుకే పరిమితం అయిపోయారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రెగ్యులర్ తాసిల్దార్ ను నియమించాలని విజ్ఞప్తి చేశారు.

## లైసెన్స్ లేని వాహనాల తనిఖీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని అశోక పిల్లర్ సెంటర్ కూడలి లో ఆదివారం ఎస్సై నిఖిల్ బాబు వాహదారులపై దాడులు జరిపారు. లైసెన్స్ లేని వాహనాలను పరిశీలించారు, ఈ సందర్భంగా ఎస్సై నిఖిల్ బాబు మాట్లాడుతూ మోహన్ దార్లందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు, హెల్మెట్లు ధరించని యెడల ప్రభుత్వ నిబంధన ప్రకారము చలానా వేయడం జరుగుతుందని తెలిపారు, తాగి వాహనాలు నడపరాదని వాహందారులకు సూచించారు, తాగి వాహనాలు నడిపే డ్రంకన్ డ్రైవ్ కేసు నమోదు చేస్తామని వాహందారులకు తెలిపారు. ఈ దాడుల్లో మనోహర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాసు పుస్తకాలు పంపిణీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసినట్లు తహశీల్దారు హనుమంతు తెలిపారు. రీ సర్వే జరిగిన పంచాయతీల్లో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో కూడా పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్, సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీరాములు, టిడిపి నాయకులు నాగరాజరెడ్డి,సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు జయరాంరెడ్డి పాల్గొన్నారు.

## దేవదొడ్డి గ్రామంలో అర్ధరాత్రి షెడ్ కూల్చివేత



**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధి లోని దేవదొడ్డి గ్రామంలో శనివారం అర్ధరాత్రి వైసీపీ నాయకుడు కార్తికేయన్ షెడ్ కూల్చివేశారని బాధితుడు తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గత కొద్దీ సంవత్సరాలుగా అదే గ్రామానికి చెందిన సర్పంచ్ అమీరబాషా, కార్తికేయన్ కి దారి విషయంగా తాగాదాలు నడుస్తున్నాయి ఇరువురు న్యాయస్థానంలో కేసులు వేసుకున్నారు ఈ నేపథ్యంలో లో శనివారం అర్ధరాత్రి ప్రత్యర్థులే నా షెడ్ కూల్చివేశారని బాధితుడు కార్తికేయన్ ఆరోపిస్తున్నాడు ఈ విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని టీడీపీ నాయకులే కూల్చేసారని ఆరోపించారు. ఈ విషయమై పోలీసువారిని వివరణ కోరగా మాకు ఇంతవరకు ఎటువంటి పిర్యాదు అందలేదని, పిర్యాదు అందితే విచారణ చేస్తామని తెలిపారు.

## ఏపీ ఆర్ఎస్ఏ జిల్లా జాయింట్ సెక్రెటరీగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్



**వాకాడు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా వాకాడు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలోని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ రాష్ట్ర రెవెన్యూ ఎన్నికల సంఘం అధికారులు సమక్షంలో జిల్లా రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గం జరిగింది. వాకాడు ఆర్ ఐ గా పని చేస్తున్న అఖిల్ యాదవ్ ను జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఆ కార్యవర్గం ఎన్నిక చేశారు, ఎన్నికైన జిల్లా జాయింట్ సెక్రెటరీ ను రెవెన్యూ శాఖల అధికారులు, మండల వివిధ శాఖ అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈయన ఏపీ ఎన్జీవో వాకాడు తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ గా కూడా వున్నారు.

## బలిజపల్లి గ్రామంలో సినీ సందడి

**- గ్రామాన్ని సందర్శించిన డైరెక్టర్ అనిల్ రావిపూడి, చిరంజీవి కుమార్తె సుస్మిత**

**- అభిమాని ఆహ్వానం మేరకు విచ్చేసిన సినీ యూనిట్**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని పివి పురం పంచాయతీ బలిజపల్లి గ్రామాన్ని ఆదివారం డైరెక్టర్ అనిల్ రావిపూడి చిరంజీవి కుమార్తె సుస్మిత గ్రామంలో సందడి చేశారు. చిరంజీవి వీరాభిమాని ఈశ్వర్ రాయల్ ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి విచ్చేశారు. చిరంజీవి వీరాభిమానులు ఉన్న గ్రామాన్ని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. ముందుగా గ్రామ పొలిమేరలో సంక్రాంతి సంబరాలు తలపించేలా పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామంలోకి ఆహ్వానం పలికారు. ఈ మేరకు బసవన్నలకు జల్లికట్టు అలంకరణలు చేసి వారి ముందు ప్రదర్శించారు. చిరంజీవి నటించిన మన శంకర్ వరప్రసాద్ చిత్రం ఈనెల 12వ తేదీన విడుదల సందర్భంగా సినిమా విజయం సాధించాలని గ్రామదేవతకు మొక్కుకున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా రూపొందించిన ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించి, విజయవంతం చేయాలని సుస్మిత, దర్శకుడు అనీల్ రావిపూడి కోరారు. జల్లి కట్టుకు సిద్ధ చేసిన బసవన్నల తో చూశారు.

## సామాన్యుడిలా నియోజకవర్గంలో నడిచి తిరిగిన ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** సామాన్యుడిలా నియోజకవర్గంలో నడుచుకుంటూ ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ఆదివారాన్ని సరదాగా గడిపిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. సరదాగా అలా నడిచి, సన్నిహితులతో కలిసి ఓ టీ తాగి.. కాసేపు అలా జనంతో ముచ్చ టించి అలా నడుచుకుంటూ వెళ్లి హోటల్లో టిఫిన్ చేసి..ఓ సామాన్యుడిలా.. జనంలో కలిసి తిరిగారు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. పదవి, హోదా పక్కన పెట్టి.. కుమారుడుతో కలిసి అలా నగరంలో కలియ తిరిగిన ఎమ్మెల్యే.ఓ సాధారణ వ్యక్తిలా.. రోడ్డు పక్కన టీ తాగి, తోటి వారితో కలిసి హోటల్లో టిఫిన్ చేసి అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఆదివారం ఉదయం నగరంలో గాంధీ సర్కిల్ వద్ద ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి వాహనాలను పక్కనపెట్టి నడిచి రావడం నగరవాసులు ఆసక్తిగా తిలకించారు. టీ దుకాణం, హోటల్ వద్ద సామాన్య ప్రజలతో ఎమ్మెల్యే మాట కలిపారు. ఎమ్మెల్యే సామాన్య వ్యక్తిలా జనం మధ్యకు రావడం.. తమతో సరదాగా మాట్లాడడంతో జనం సంబరపడ్డారు. ఎమ్మెల్యేతో కలిసి ఫోటోలు దిగారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

– ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## 3వ ప్రపంచ తెలుగు మహాసభలో అరవ జయపాల్‌కు సన్మానం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూరులోమూడవ ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజైన ఆదివారం జరిగిన తెలుగు మహాసభలకు ముఖ్యఅతిథిగా మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జి సి ఎస్‌కే పాల్గొన్నారు. ఈ తెలుగు మహాసభలో అరవ జయపాల్ పాల్గొనే గొప్ప అవకాశంతో పాటు, కవితను చదివే సదవ అవకాశం దొరకడం చాలా అదృష్టమని ఆయన ఆనంద వ్యక్తం చేశారు.

## అంధ విద్యార్థులకు బెడ్ షీట్ల పంపిణీ



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** లూయిస్ బ్రెయిలీ 217 వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అంబేద్కర్ భవన్ లో 250 మంది అంధ విద్యార్థులకు విశ్వ చేయూత సహకార సంస్థ ఆధ్వర్యంలో బట్టలు, బెడ్ సీట్లను శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు సతీమణి అనిమిని హిమ బిందు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవరాయల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందుల సంక్షేమ అభివృద్ధి కోసం అనేక సబ్సిడీ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. అందులకు ప్రత్యేక రిజర్వేషన్లు కూడా కూటమి ప్రభుత్వంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వచైత అంధుల సహకార సంఘం అధ్యక్షులు మునిరత్నం, చిన్నారి భరోసా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ప్రేమనాథ్, స్కేటింగ్ అకాడమీ అధ్యక్షులు ప్రతాప్, డాక్టర్ చలపతి కేవస్ ఆశ్వర్య, నవజీవనం చైర్మన్ ప్రదీప్ రెడ్డి ధనుంజయ రెడ్డి మధుసూదన్ మురళి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన అటవీ, వైద్య అధికారులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** నూతన ఏడాది సందర్భంగా పలమనేరు శాసన సభ్యులు అమర నాథ రెడ్డిని పలమనేరు అటవీ రేంజ్ పరిధిలోని అటవీ శాఖ మరియు పలమనేరు ఏరియా ఆసుపత్రి వైద్య అధికారులు సిబ్బంది మర్యాద పూర్వకంగా ఆదివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్చాలు జ్ఞాపికలను అంద జేసి సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎఫ్ఆర్వో నారాయణ తో పాటు ఎఫ్ఎస్ఓ రమేష్, యుగంధర్, ఎఫ్బీవోలు రాధా, ఎలిఫెంట్ ట్రాకర్స్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతా రాణి, ఏరియా ఆసుపత్రి చైర్మన్ నాగరాజు, డైరెక్టర్ సుధాకర్ లతో పాటు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# యువక్రీడాకారుల ప్రోత్సాహమే సిడిసిఏ లక్ష్యం

– 8 తేదీ నుంచి అండర్ 14 క్రీడాకారుల ఎంపిక పోటీలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏసీఏ, సిడిసిఏ సంయుక్త ఆధ్వర్యంలో యువ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అండర్ 14 బాలుర విభాగంలో క్రికెట్ టాలెంట్ హంట్ నిర్వహిస్తున్నామని ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సతీష్ యాదవ్, ఉప కార్యదర్శి కోలహరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా జట్టుకు ఎంపిక కాలేని 14 ఏళ్ల లోపు బాలురులో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు ప్రత్యేకంగా టాలెంట్ స్పాటింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశామన్నారు. 2025-26 సీజన్ జిల్లా స్థాయిలో ఎంపికైన 15 మంది జట్టు సభ్యులు కాని క్రీడా కారులు మాత్రమే ఇందుకు అర్హులని చెప్పారు. ఇందులో భాగంగా ఈనెల 8,9,10 తేదీల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అండర్ 14 బాలుర విభాగంలో క్రీడాకారులను ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరిగే జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపిక ప్రక్రియ తిరుపతి, చిత్తూరు, మదనపల్లి మూడు జోన్లకు కరకంబాడి రోడ్డులోని కజీరియా టైల్స్ ఎదురుగా ఉన్న సివి క్రికెట్ నెట్స్ నందు నిరూపిస్తామన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తెల్లటి క్రీడా దుస్తులు ధరించి, సొంత కిట్టు, ఆధార్ కార్డు, ఫారం 5 (బర్త్ సర్టిఫికెట్)తో పాటు ఆ జోన్ లలోని క్రికెట్ క్రీడాకారులు వారికి కేటాయించిన తేదీలలో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు తిరుపతి జోన్ 8886185559, 9849122005, చిత్తూరు జోన్ –9014440543, మదనపల్లి జోన్–9000214966 నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

## దివ్యాంగులు, బధిరులు అన్ని రంగాలలో రాణించాలి

– విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల శాఖ ఏడి వినోద్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దివ్యాంగులు బదిలీలు అన్ని రంగాలలో రాణించాలని విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల శాఖ ఏడి వినోద్ తెలిపారు. ఆదివారం నగరం లోని స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో దివ్యాంగులు బదిరులు కు జిల్లా బదిరుల సంక్షమ సంఘం రెండవ వార్షికోత్సవం, ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా విభిన్న వికలాంగుల జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మురళి, జిల్లా బదిరుల సంఘం అధ్యక్షులు వంశీ కుమార్, జిల్లా బదిరుల ఉద్యోగ సంఘం అధ్యక్షులు ధనుంజయులు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల శాఖ ఏ డి వినోద్, మాజీ కౌన్సిలర్, సామాజికవేత్త పార్థసారథి నాయుడు, మొదలియార్ సంఘం నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు. ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బదిరులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ప్రముఖ సామాజిక వేత్త పార్థసారథి నాయుడు వందమంది బదిరులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం పార్థసాది నాయుడు మాట్లాడుతూ బదిరిలు, దివ్యాంగులు అంగవైకల్యంతో కుంగిపోకుండా మనోధైర్యంతో సమాజంలో అన్ని రంగాలలో రాణించాలని, వారికి తాను అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బదిరుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే మనిషికి ఆరోగ్యం



–మాజీ ఎఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడు తోందని అధ్యయ నాలు చెబుతున్నా యని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ పేర్కొన్నారు.కుప్పం మండలం పైపాళ్యం పంచాయతీ తంగేడికుప్పం గ్రామం లో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం,(ప్రకృతి వ్యవసాయం)చేస్తూ ఎంతో మంది రైతు సోదరులకు, యువత కు ఆదర్శంగా నిలుస్తున్న బెంగుళూరు సాఫ్ట్ వేర్ ఉద్యోగి సందీప్ కుమార్ తన స్వగ్రామం తంగేడి కుప్పం లోని స్వంత భూమిలో సముద్రాల ఫార్మ్స్ వ్యవసాయ క్షేత్రంను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కుసత్యం మణి ,నడుమూరు సర్పంచ్ జెకె సంతోష్, యువ నాయకులు యూనిట్ ఇంచార్జి గిరిధర్, భరణి, బీరప్ప, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## చెందోడు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రక్తదాన శిబిరం

**కోట ,మేజర్ న్యూస్ :** మండలంలోని చెందోడు లోని11/33 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంగణంలోని సబ్ స్టేషన్ సిబ్బంది పర్యవేక్షణలో రక్తదాన శిబిరం జరుగుతుందని యమ్ వి రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రక్తహీనత,ప్లేట్ లెట్స్ కొరత, కారణంగా పలువురు బాలింతలు,గర్భిణీలు,తలసేమియా బాధితులు మృత్యువాత పడుతున్నారని కావున సబ్ స్టేషన్ స్టాఫ్ , కోట,వాకాడు, చిట్టమూరు మండలాల్లోని రక్త దాతలు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తారని కావున రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొని సోమవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రక్తదాన శిబిరం జరుగుతుందని రక్త దాతలు విరివిగా పాల్గొనాలని ఆయన కోరారు.

## 20 ఏళ్ల స్మశాన దారి కష్టాలకు ముగింపు

– చుక్కవారిపల్లిలో సిమెంట్ రోడ్డు, వంతెన పనులు ప్రారంభం





**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని రామాభద్రాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని చుక్కవారిపల్లి గ్రామస్తులు గత 20 సంవత్సరాలుగా స్మశానానికి వెళ్లేందుకు సరైన దారి, వంతెన లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ముఖ్యంగా వర్షాకాలంలో అంత్యక్రియలు నిర్వహించడానికి గ్రామస్తులు తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు స్థానిక సర్పంచ్ గోళ్ళ హరిణి హేమాద్రి నాయుడు చొరవ తీసుకుని చిత్తూరు శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య యొక్క తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే జగన్మోహన్ వెంటనే స్పందించి స్మశానానికి వెళ్లే దారి మరియు వంతెన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల కింద రూ.17 లక్షల వ్యయంతో స్మశానానికి సిమెంట్ రోడ్డు మరియు వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. దీని ద్వారా చుక్కవారిపల్లి గ్రామస్తులకు దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. గ్రామస్తులు ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ, తమ కష్టాలను అర్థం చేసుకుని స్పందించిన ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ , అలాగే సర్పంచ్ గోళ్ళ హరిణి హేమాద్రి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ గమనాన్ని మార్చగలిగే శక్తి శాస్త్ర విజ్ఞానానికి మాత్రమే ఉంది



**పలమనేరు మేజర్ న్యూస్:** ఆధునిక ప్రపంచ గమనాన్ని మార్చగలిగే, ప్రభావితం చేసే శక్తి శాస్త్ర విజ్ఞానానికి మాత్రమే ఉంది అని జనవిజ్ఞాన వేదిక చిత్తూరు జిల్లా ప్రధనకార్యదర్శి మిఠాయి యుగంధర్ బాబు పేర్కొన్నారు. విశ్వం ఆవిర్భావం, భూమి పుట్టుక వివరాలతో తయారు చేసిన జనవిజ్ఞాన వేదిక కాలమానిని (క్యాలెండర్) ను ఆవిష్కరిస్తూ మానవ జీవన ప్రమాణాలు పెరగడానికి, కరోనా లాంటి మహమ్మారిని సమరథవంతంగా ఎదుర్కోవడానికి శాస్త్ర విజ్ఞానానికి మాత్రమే శక్తి ఉందని చెప్పారు. పలమనేరు కార్యదర్శి సుదర్శనాచారి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక పాఠశాల విద్యార్థులలో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు,వండర్ సైన్స్ మేజిక్ ప్రదర్శన వంటి కార్యమాలను నిర్వహిస్తోందని తెలిపారు. స్థానిక సాయిమేధ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీపురం సీతారామయ్య , కోశాధికారి గిరిధరమూర్తి, ఉమామహేశ్వర రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బాబు, రమణ, ప్రకాష్, పి. సి. బాబు, చిరంజీవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభ సమావేశాన్ని జయప్రదం చేయండి

**తడ మేజర్ న్యూస్ :** తడ గ్రామపంచాయతీలో సచివాలయం వద్ద సోమవారం స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ మరియు స్వామిత్వ కార్యక్రమం పై గ్రామసభ సమావేశం జరుగుతున్నట్లు ఈ సమావేశం ప్రజలందరికీ తెలియజేసే విధంగా ఆదివారం పంచాయతీ కార్యదర్శి జి మస్తానయ్య దండోరా నిర్వహించారు. కావున ఈ గ్రామసభ సమావేశంలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కార్యదర్శి మస్తానయ్య కోరారు.

# తిరుమలలో వైభవంగా ప్రణయ కలహోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగార్లు పూలచెండ్లను స్వామివారిపై మూడుసార్లు విసిరి వేసారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ వ్య ప్రబంధంలోని పాసురాలను నిందాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.అనంతరం టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ ప్రణయ కలహోత్స వాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. మరోవైపు ఆరో రోజు వైకుంఠ ద్వార దర్శనాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యంగా ఐదోరోజు శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మంది దర్శనం కల్పించినట్లు చెప్పారు. ఇందులో సర్వ దర్శనానికి విచ్చేసిన సామాన్యభక్తులకు ఏఐ టెక్నాలజీ సాయంతో క్యూలైన్లలోకి ప్రవేశించిన 12 గంటల్లోపే దర్శనం చేయించినట్లు పేర్కొన్నారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు క్యూలైన్ల నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు విశేషం గా కృషి చేస్తున్నారని చెప్పారు. జనవరి 8వ తేది వరకు ఇదేవిధంగా భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులందరూ సమిష్టి కృషి చేస్తున్నారని తెలియజేశారు.



## మార్చి 3న చంద్ర గ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూసివేత

**తిరుమల, మేజర్ న్యూస్:** చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ ఉదయం 9 నుండి సాయంత్రం 7.30 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని సుమారు 10.30 గంటల పాటు మూసివేయనున్నారు. మార్చి 3వ తేదీ సాయంత్రం 3.20 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 6.47 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సాయంత్రం 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం శ్రీవారి దర్శనం భక్తులకు 8:30గం నుండి పునః ప్రారంభవుతుంది.

**ఆర్జితసేవలు రద్దు....** చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వఅబశ్రీశ్రీ తేదీ మంగళవారం అష్టదళ పాద పద్మారాధన సేవను, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సఅబశ్రీశ్రీవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి భక్తులు ఈ విషయాలను గమనించి తమ తిరుమల యాత్ర ప్రణాళికను రూపొందించు కోవాల్సిందిగా కోరడమైనది.

## నేడు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి : కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాక పోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసు కోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నా రు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయా లన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించా రు. సమస్య పరిష్కారమైన ప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండా ర్స్మెంట్‌ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాల న్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు,



## కన్నుల పండువగా కన్యకాపరమేశ్వరి పుష్పయాగం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కొత్తవీధిలో వెలిసిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ఆదివారం పుష్పయాగం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతి ఏటా దశరా ఉత్సవాల అనంతరం అమ్మవారికి పుష్పయాగం చేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఆల యంలో ఉదయం అమ్మ వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మండపంలో అమ్మవారి ఉత్సవమూర్తి ని కొలువు తీర్చి వేద మంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారికి పుష్పాభిషే కం చేశారు. సుమారు 30 రకాలతో కూడిన వెయ్యి కేజీల పుష్పాలతో అమ్మవారికి అభిషేకం చేసి హారతులు సమర్పించారు. వందలాది మంది భక్తులు అమ్మవారి పుష్పాభిషకంలో పాల్గొని తిలకించి అమ్మవారిని కొలిచి హారతులు సమర్పించారు. అనంతరం భక్తులకు ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయ పాలక మండలి కార్యదర్శి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు, కోశాధికారి శిరీషమంజులనాథ్, నామా రాజేష్, కృష్ణమూర్తి, పాలక మండలి సభ్యులు, నగర పరిధిలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## హిందూ ధర్మ పరిరక్షణే శ్రీరామరక్ష

**వశిష్ట ఆశ్రమ లలితపీఠ వ్యవస్థాపక పీఠాధిపతులు పరమహంస పరివ్రాజక చార్యులు**

**నాయుడుపేటలో ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం**

**హిందూ ధర్మ సమ్మేళనం కార్యక్రమంలో వందలాదిగా పాల్గొన్న ప్రజలు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అతి పురాతనమైన హిందూ ధర్మ పరిరక్షణే దేశానికి శ్రీరామరక్ష అని భారతదేశం మొత్తం మీద లక్షకు పైగా హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్పవిషయమని ఇది హిందు వులందరిలోను స్ఫూర్తిని నింపుతుందని శ్రీవశిష్ట ఆశ్రమ శ్రీలలితపీఠ వ్యవస్థా పక పీఠాధిపతులు పరమహంస పరివ్రాజక చార్యులు స్వరూపానందగిరి స్వామి అన్నారు. నాయుడుపేటలోని గాంధీమందిరం వద్ద ఆదివారం సాయంత్రం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామదేవత శ్రీ పోలేరమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ర్యాలీగా సభా ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. ప్రపంచంలో అత్యంత గొప్ప నాగరికత భారతదేశానిది అని అన్నారు. భారతదేశంలో ఉన్న సనాతన హిందూధర్మం గొప్పదనం ప్రపంచా నికే తెలిసిందన్నారు. అయితే ఇంత గొప్పదేశంలో పుట్టిన మనకు దేశ ఔన్నత్యం గురించి తెలియదన్నారు. ప్రపంచం బాగుండాలని, అన్ని దేశాలు బాగుండా లని, మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. మహాభారతం, భగవద్గీతను చదివి అహింసను వదలాలన్నారు.ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమైన మన సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం మన అందరి కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ధర్మ పరిరక్షణకు ఐక్యంగా ముందు కు సాగాలని, ప్రతి ఒక్కరూ తమవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. భగవద్గీత పూజా, పునస్కారాల గురించి వివరించే గ్రంథం కాదని, మన నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రతి అంశాన్ని గురించి మనం ఏ విధంగా వ్యవహరిం చాలో తెలియచెప్పే సమగ్ర మహద్గ్రంథం అని ఆయన అన్నారు. భగవద్గీతలో మొత్తం 700 శ్లోకాలు ఉండగా, వాటిల్లో ఒక్క శ్లోకం తెలుసుకున్నా మానవ జీవనం తరిస్తుందని ఆయన పేర్కొన్నారు. మనం విజయవంతంగా జీవనం సాగించడానికి అవసరమైన అన్ని కోణాలు గీతలో ఉన్నాయని ఆమె చెప్పారు. ఎటువంటి ఆహారం తీసు కోవాలో, ఏ విధంగా వ్యవ హరిం చాలో, ఎవరితో ఏ విధంగా ప్రవర్తించా లో, ఏ విషయంలో ఏ విధంగా విజయం సాధించాలో, మన ఉద్రిక్తలను, ఆవేశాల ను ఏ విధంగా అదుపులో ఉంచుకోవాలో, ఏ విధానాన్ని ఎంతమేరకు ఉపయోగించుకొని, ఏ మేరకు పక్కన పెట్టాలో ఈ విధంగా అన్ని విషయాలు మనకు గీతా పఠనం ద్వారా అవగతం కాగలవని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా స్వరూపా నందగిరి స్వామి తో పాటు న్యూఢిల్లీ ఎన్‌హెచ్ ఆర్‌సీ సభ్యురాలు విజయ భారతి, జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మావుడూ రు సూర్యనారా యణమూర్తి లు పాల్గొన్నారు. స్వరూపా నందగిరి స్వామి ప్రసంగిం చారు.





జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## కుప్పంలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండలం ఓ ఎన్ కొత్తూరు పంచాయతీ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుప్పం జనసేన పార్టీ ఇంచార్జ్, మరియు కాణిపాకం ఆలయ బోర్డు సభ్యులు బి వి నరేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంను నిర్వహించి విజయవంతం చేసిన ఓ ఎన్ కొత్తూరు జనసైనికులు ప్రభు, హంసగిరి, నంజుండప్ప, రాజు, మురుగప్ప, మోహన్, ఎన్టీఆర్, ప్రకాష్ , జ్యోతి ప్రకాష్, అరుణ్, వేలు, హరీశ్ వి రాము, నందీష్, గిరిలి కూటమి నాయకులు మరియు గ్రామస్తులకు మరియు నాయకుల కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో జనసేన పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేసి ప్రజలకు చేరువగా ఉండే కార్యక్రమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పలమనేరు నాట్యోత్సవం గోడ పత్రికల ఆవిష్కరణ




**పలమనేరు మేజర్ న్యూస్:** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి మరియు జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో ఈనెల 11వ తేదీ పలమనేరు లయన్స్ సేవా కేంద్రంలో నిర్వహించనున్న పలమనేరు నాట్యోత్సవం కు సంబంధించిన గోడపత్రికలను ఆదివారం కళామందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయుడు మాట్లాడుతూ మన సంస్కృతి కాలలను ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర గంటల నుండి ప్రదర్శనలు ప్రారంభమవుతాయన్నారు పలమనేరు మరియు పరిసర ప్రాంతాల అభిమానులు విచ్చేసి తిలకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజని, డాక్టర్ రాజశేఖర్, సీతారామయ్య, పలమనేరు బాలాజీ, ఎల్లంపల్లి నరేంద్రబాబు, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యదర్శికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కి జీలపాటూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా చిల్లకూరులోని వైసీపీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేసి హృదయ పూర్వాకంగా నూతన సంవత్సర అదేవిదంగా ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జీలపాటూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సింగమాల రాజ విజయ్, బాలకృష్ణ, రంగయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేడు డయల్ యువర్ ఎస్పిడిసిఎల్ సిఎండి : సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ

**తిరుపతి, సిటీ మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5వ తేదీన ఉదయం 10:00 గం౹ఎల నుంచి మధ్యాహ్నం 12:30 గం౹ఎల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు.



**సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ :** ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం 10:00 గం౹ఎల నుంచి 12:30 గం౹ఎల వరకు నిర్వహించే డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గం౹ఎల వరకు ꞉డయల్ యువర్ ఎస్ఈ꞉ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజేశారు. తిరుపతి: 8712652679 చిత్తూరు: 7993147979 నెల్లూరు: 08612320427 అన్నమయ్య: 9440817449 కడప: 08562242457 కర్నూలు: 7382614308 నంద్యాల: 7382618976 అనంతపురం: 9154790350 శ్రీసత్యసాయి: 9963707847 ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## స్వాతంత్ర పోరాటంలో వీరోచిత పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ

**– సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** స్వాతంత్ర పోరాటంలో వీరోచిత పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి అన్నారు. చంద్రగిరి మండల కేంద్రమైన ఇందిరమ్మ కాలనీ వద్ద ఆదివారం చంద్రగిరి మండలం పార్టీ సభ్యులకు ఒక్కరోజు రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ పోరాటం లక్షలాది ఎకరాలు ఆక్రమించి పేదలకు పంచి పెట్టడం జరిగింది అన్నారు. చంద్రగిరి నుండి సత్యవేడు వరకు వేలాది మంది కి సాగు భూములు, ఇళ్ల స్థలాలు ఏ ఒక్క బూర్జువా పార్టీ ఒక్క సెంటు భూమి పంచలేదు అన్నారు. కానీ సిపిఐ భూ పోరాటం ద్వారా భూములు పంచి పెట్టడం జరిగింది అన్నారు. అనంతరం ప్రొఫెసర్ వెంకటరమణ మాట్లాడుతూ వంద మాట్లాడుతూసంవత్సరాల కాలం లో అధికారం లో లేకపోయినా రాజకీయ లలో కీలక పాత్ర పోషించడం జరుగిందన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ మాట్లాడుతూ శత వార్షికోత్సవాల సందర్భంగా ఈనెల 18వ తారీఖున ఖమ్మంలో జరిగే ఎటువంటి బహిరంగ సభను మన పార్టీ, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు సిపిఐ చంద్రగిరి మండల కార్యదర్శి ప్రకాష్, లక్ష్మపతి, రవి, సునీల్, షరీఫ్, బుజ్జి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



## నేడు వాకాడలో ప్రజాదర్బార్

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో సోమవారం ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి గూడూరు శాసనసభ్యుడు డాక్టర్ పాశం సునీల్ కుమార్ రానున్న సందర్భంగా అధికారి యంత్రాంగం సన్నద్ధం అవ్వాలని ఎంపీడీవో సాయిప్రసాద్ తెలిపారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయం లో మండల స్థాయి అధికారులు, సిబ్బందితో ఎంపీడీవో సాయిప్రసాద్, తహసిల్దార్ సయుద్ ఇక్బాల్ లు సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు సిబ్బంది ప్రజా దర్బార్ కార్యక్రమమును విజయవంతం చేయాలని సూచించారు, సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో మండలంలోని పలు సమస్యలు పరిష్కరించే విధంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రజా దర్బార్ కార్యక్రమముకు హాజరుకావాలని సూచించారు, ప్రజలకు అత్యవసర సమయంలో మెడికల్ క్యాంపు కూడా ఉంటుందన్నారు. అధికారులకు సిబ్బందికి ఎలాంటి మినహాయింపు లేదని హెచ్చరించారు.

## విధేయతకు కాంగ్రెస్ పార్టీ పట్టం

**– కాంగ్రెస్ నేత తలపా దామోదరం రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మరోసారి బాలగురవం బాబుని నియమించిన సందర్భంగా వారిని పూలమాలతో, దూశాలువతో శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా దామోదరం రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడంలో బాలగురవం బాబు ఎనలేని కృషి చేశారని, వారి కృషిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరల వారికే జిల్లా పగ్గాలను అందించిందని, పార్టీలోని ప్రతి ఒక్కరిని వారి కుటుంబ సభ్యులు లాగా ఆదరించి రాజకీయంగా ప్రతి ఒక్కరి ఎదుగుదలను కోరేవారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## దువ్వూరు వర్ధంతిలో చీరలు పంపిణీ చేసిన కంభం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలం బల్లవోలు గ్రామంలో దువ్వూరు కృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆదివారం బల్లవోలు గ్రామంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి దంపతులు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కృష్ణారెడ్డి 2025 జనవరి 13న కన్నుమూసారు. దీంతో కీర్తిశేషులు దువ్వూరు కృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి బంధువులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్న కుమారుడు దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి దంపతులు బల్లవోలు గ్రామంలోని 400 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు వుచ్చూరు వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాలు లీలావతి, తమ్మిన పట్నం కోదండరామస్వామి దేవస్థానం చైర్మన్ కోట సతీష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జాకీర్ హుస్సేన్, మేకల కిషోర్, టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, మైలం శ్రీనివాస్ రెడ్డి, నందకుమార్(వల్లిపేడు), అన్నా రెడ్డి రమేష్ రెడ్డి, అబాక రమణారెడ్డి, పోనక వేణు గోపాల్ రెడ్డి, వేళ్ళపాలెం సర్పంచ్ రావుల వెంకటేశ్వర్లు , మేఘనూరు వెంకటకృష్ణయ్య, మూగశంకరయ్య, తెలుగు మహిళా మాజీ అధ్యక్షురాలు చెరుకూరు పద్మజ, ఉదయ శేఖర్ రెడ్డి, కుమారి సాయి, నెలబల్లి భాస్కర్ రెడ్డి, ఓబ్బాయి శివకుమార్, శివయ్య, ఎల్లసరి కోటయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు దువ్వూరు రామచంద్ర రెడ్డి, చాకర లక్ష్మ నరసింహం, శేఖర్ బాబు వినోద్, వెంకటేష్, సుభాష్ , జనసేన, బిజెపి నాయకులు, ఇంకా పలువురు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ సందర్భంగా దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి ప్రజా నాయకుడు చిన్నాన్న కృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతిని జయప్రదం చేసినటువంటి అందరూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, బల్లవోలు గ్రామ ప్రజలకు, కొరోపాలెం గ్రామస్తులకు , టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



## జిల్లాల విభజన, జిల్లా కేంద్రాలను స్వాగతిస్తున్నాం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** జిల్లాల విభజనను, జిల్లా కేంద్రాలను స్వాగతిస్తున్నామని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.ఓబయ్య అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతానైనా జిల్లా కేంద్రంగా గాని, మండల కేంద్రంగా కానీ ప్రభుత్వం ప్రకటించేటప్పుడు ఆ ప్రాంత ప్రజల యొక్క మనోభావాలను, భౌగోళిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడు జరిగిన జిల్లాల విభజనలో ప్రాంతాల మధ్య ప్రజల మధ్య అసమానతలు పెరిగే విధంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ వ్యతిరేకిస్తోం దన్నారు. రాయచోటి జిల్లా కేంద్రాన్ని మదనపల్లిలో కలపడం ద్వారా ఆరు రెండు మండలాల మధ్య గొడవలు సృష్టించడమేనన్నారు. రాయచోటి ఎమ్మెల్యే, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మదనపల్లి జిల్లా కేంద్రంగా చేయాలని క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నప్పుడు మౌనంగా ఉండి, ఇప్పుడు ప్రజల మధ్యకు వచ్చి సానుభూతి కోసం మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. అయితే రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపడం హర్షణీయమన్నారు. సమావేశంలో పార్టీ నేతలు సిగి చెన్నయ్య, మధుసూదన్,బాబు నాయక్,వెంకటరమణ నాయక్, విజయ, ఆదాము, రామయ్య పాల్గొన్నారు.



## యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రుద్రాభిషేకం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** స్థానిక జ్ఞానప్రసూనాంబ సమేత త్రయంబకేశ్వరాలయంలో శనివారం తెదేపా మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి దంపతులు అధ్వర్యంలో మహాన్యాస రుద్రాభిషేకం, అన్నాభిషేకం వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివునికి ప్రీతికరమైన ఆరుద్ర నక్షత్రం, పౌర్ణమి ముక్కోటి శివఆరుద్ర దర్శనం పురస్కరించుకుని ఆలయంలో దర్మకర్త పన్నెం నిర్మల్ పర్యవేక్షణలో వేదపండితులు రాజేంద్రప్రసాద్ శర్మ, మధుసూదనశర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి సుగశీధ ద్రవ్యాలు. పంచామృత అభిషేకం, పుస్పాభిషేకం బిల్వపత్రార్చన వంటి పూజలు శాస్త్రోక్తంగా జరిగింది. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ వేడుకలకు భక్తులు విశేషంగా. తరలిరావడంతో ఆలయంలో భక్తజన సందోహంతో కిక్కిరిసింది. పాలకమండలి సభ్యులు బొప్పన మోహనమురళి, రాజేష్ పారిక్ ఎంపీపీ పద్మావతి, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.



## భగవద్గీతను పాఠ్యాంశంగా పిల్లలకు ప్రవేశపెట్టాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భగవద్గీతను పాఠ్యాంశంగా విద్యార్థులకు ప్రవేశపెట్టాలని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం ప్రతి ఒక్కరు సరళంగా తెలుగులో చదివే విధంగా భగవద్గీతను విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ప్రతి ఒక్కరు భగవద్గీత పఠణం చేయాలని తెలిపారు. ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఉచితంగా ఈ భవద్గీతను ఇస్తానన్నారు భగవద్గీత చదివిన విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి విలువలు నైతికతను యువతకు బోధించడంలో కీలకపాత్ర పోషిస్తుందని భావిస్తున్నానన్నారు. భవద్గీత బోధనలో విద్యార్థుల వ్యక్తిగత వికాసానికి ధర్మబద్ధమైన జీవితానికి దోహదపడుతుందన్నారు ప్రతి ఒక్కర విద్యార్థి భగవద్గీతపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు భగవద్గీతను తీసుకున్న విద్యార్థులకు త్వరలో భగవద్గీత పై వ్యాసరచన పోటీలు కూడా నిర్వహిస్తామని తెలిపారు.



## ఉచిత నేత్ర చికిత్స శిబిరానికి విశేష స్పందన

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ వారి సహకారంతో ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందినమహిళలు పురుషులు 35 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో కంటి ఆపరేషన్ల కొరకు 15 మందిని ఎంపిక చేసినట్లు డాక్టర్ తెలిపారు. రెటీనా, గ్లోకోమా,అక్యులో, ప్లాస్టి చికిత్స ఉచితంగా చూడబడును. వీరిని సోమవారం సాయంకాలం ప్రత్యేక బస్సులోచెన్నై శంకర్ నేత్రాలయం తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించితిరిగి వారి స్వస్థలాలకు పంపడం జరుగుతుందన్నారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారు ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా దుప్పటి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ప్రభ, సెక్రటరీ రామచంద్ర రెడ్డి, క్లబ్ నెంబర్లు, గోపాల్ పాల్గొన్నారు.




## వైకాపా పాలనలో విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం: ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గత వైకాపా పాలనలో రాష్ట్రంలోని విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు సుపరిపాలన అందిస్తూ.. విద్యుత్ వ్యవస్థను చక్కదిద్దే పనులు చేస్తున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చెప్పారు. ఆదివారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన ప్రమాణ స్వీకారం రోజున విద్యుత్ చార్జీలు పూర్తిగా తగ్గిస్తామని ప్రగల్భాలు పలికారని.. కానీ ఐదేళ్లలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాన్ని మోపారని విమర్శించారు. అరాచక పాలనతో విద్యుత్ వ్యవస్థను అప్పులు పాలు చేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ చార్జీలు పెంచకుండా.. వ్యవస్థను గాడిలోపెట్టే సంస్కరణలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా రూ. వేల కోట్ల ట్రూఅప్ ఛార్జీలను ప్రభుత్వమే పూర్తిగా భరించడం ద్వారా దేశంలో తొలిసారిగా విద్యుత్ ఛార్జీలు తగ్గించడం జరిగిందన్నారు. ట్రూ డౌన్ చార్జీలు అమలు చేయడం ద్వారా విద్యుత్ చార్జీలో యూనిట్కు 13 పైసలు తగ్గించడం జరిగిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసి రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను చక్కదిద్దుతుందని చెప్పారు. రాష్ట్రంలో రెన్యువల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ పవన విద్యుత్తు ఏర్పాటు లక్ష్యంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే సోలార్ పవర్‌ను పెంచేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్‌లు, బీసీలకు రాయితీలపైన అందిస్తున్నట్లు వివరించారు.



## నేడు నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.



## పదవీ విరమణ పొందిన పోస్ట్‌మాన్‌కి ఘన సన్మానం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలవగుంట పంచాయతీలో తపాలాశాఖలో పోస్ట్‌మాన్‌గా విధులు నిర్వహిస్తున్న జై కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఆదివారం కలవగుంట పంచాయతీలో పదవీ విరమణ పొందిన పోస్ట్మాన్ జైకుమార్‌కు ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్‌లో వివిధ సేవా కార్యక్రమాలు తోపాటు, పోస్ట్ ఆఫీస్ ప్రజలకు అందిస్తున్న వివిధ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించి, స్నేహభావంతో కలిసి మెలిసి ఉండేవారని వారు కొనియాడారు. అనంతరం జై కుమార్ కుటుంభ సభ్యులను గ్రామంలోని యువకులు, గ్రామస్తులు పూలమాలలతో, శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పాసుపుస్తకాల పంపిణీలో నియోజవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి

### భూహక్కుల ప్రక్రియలో పారదర్శక కోసమే కొత్తగా ఈ పాస్ పుస్తకాలు పంపిణీ

**సత్యవేడు మేజర్‌న్యూస్:** భూహక్కుల ప్రక్రియలో పారదర్శకతను తీసుకురావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం క్యూఆర్ కోడ్‌తో కొత్తగా ఈపాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు టిడిపి నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మండల పరిధిలోని మదనంజేరి గ్రామంలో స్థానిక తహసిల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పలువురు లబ్ధిదారులకు ఈ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మ హాజరయ్యారు. శంకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు కొత్తగా ఇస్తున్న ఈ పాస్ పుస్తకాల రూపకల్పనలో భద్రతకు, ఖచ్చితత్వానికి పెద్ద పీట వేశారన్నారు. ముఖ్యంగా భూ రికార్డుల ఆధునీకరణలో ఇదొక ముందడుగు అన్నారు. జడ్పిటిసి విజయలక్ష్మ మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన ఐదు గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం ఈ పాస్‌పుస్తకాలను రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్గా శంకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన ఆయా గ్రామాల్లో సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్టు ఆమె గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి వెన్నంటే ప్రజలు నిలిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే అవకాశాలు ఉందన్నారు. ఈ పాస్ పుస్తకాలను ఆవిష్కరించి పలువురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతకు మునుపు శంకర్ రెడ్డి మధనంజేరి గ్రామానికి చేరుకోగానే స్థానిక టిడిపి నాయకులు అధికారులు ఆయనకు సాలువ కప్పి పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున పూల వర్షం కురిపిస్తూ సభ వేదిక వద్దకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయినాథ్ చౌదరి, టిడిపి నాయకులు పరమశివం,మురళి( చికెన్ చిన్న),విఆర్ కంద్రిగ మోహన్, మురళి లోకయ్య రెడ్డి, సునీల్ జైన్, ప్రభాకర్ రెడ్డి, ఢిల్లీ బాబు యాదవ్, సర్పంచ్, బాలమురళీకృష్ణ, సురుటుపల్లి ట్రస్ట్ బోర్డు సభ్యులు కృష్ణయ్య యాదవ్, శ్రీనివాసులు నాయుడు, నెల్సన్ మండేల కేవిబి మునుస్వామియాదవ్, రీసర్వే డిటి త్యాగరాజులు, వీఆర్వో కలయవన్నన్, మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు నెంబర్ వన్

**ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం**

**100 మంది టిడిపి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక**



**నాయుడుపేట, మేజర్ న్యూస్** మోసపూరిత వాగ్దానాలు అబద్దాలు చెప్పడంలో సీఎం చంద్రబాబు నాయుడు నంబర వన్ స్థానంలో ఉంటారని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తీవ్రంగా విమర్శించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట పట్టణంలోని సంజీవయ్య క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఇచ్చిందిన తిప్పలపూడి నాగరాజ్ తో పాటు మరో కొంత మంది టిడిపి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సంజీవయ్య చొరవతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, పిన్నమల గ్రామ వైసిపి నాయకులు అనిల్ రెడ్డిల సారథ్యంలో పార్టీలో చేరిన 100 మందికి సంజీవయ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి స్వాగతించా రు. టిడిపి వ్యవహరిస్తున్న తీరుపై నిరాశపడి మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కు వస్తున్న ప్రజాదరణ చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. టిడిపి నుంచి వైఎస్ఆర్సిపి కుటుంబంలోకి వారిని సాదరంగా ఆహ్వానించినట్లు సంజీవయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంజీవయ్య విలేకరులతో మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని చెప్పి మహిళలను, నిరుద్యోగులను రైతులను మోసం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో గొప్పలు చెప్పుకోవడం తప్ప క్షత్ర స్థాయిలో ఎక్కడ అభివృద్ధి జరగలేదన్నారు. పింఛన్ల నగదు పెంచామని చెబుతున్నారే గాని రెండు రోజులు కాబోతున్న ఇప్పటివరకు కొత్తగా ఒక పింఛన్ కూడా ఇవ్వలేదని సంజీవ ఎద్దేవాచేశారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను భ్రష్టి పట్టిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీలు పతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షమ పథకాలు అందించారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పసుపు చుక్కలకే పరిమితం చేస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వంలో రైతులకు విత్తనాలుమొదలుకొని విక్రయం వరకు అన్ని విధాలుగా ఆదుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులు యూరియా తెచ్చుకునేందుకే ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పట కైనా ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిల అమలు చేయాలన్నారు.

## రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలి-కౌన్సిలర్ పాలేటి నాగార్జున




**నాయుడుపేట,మేజర్ న్యూస్** నాయుడుపేట పట్టణం 2వ వార్డు ఎన్ ఎస్ ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ పాలేటి నాగార్జున అన్నారు. ఆదివారం ఆయన ఎంఎస్ఆర్ కాలనీ వద్ద ఉన్న రైల్వే గేట్ను పరిశీలించారు. ఈ సందర్భంగా అకౌన్సిలర్ పాలేటి నాగార్జున మాట్లాడుతూ ఎన్ఎస్ఆర్ కాలనీ గేటు దాటుతూ ఒక వ్యక్తి మృతి చెందారని తెలిపారు.రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని అనేకసార్లు రైల్వే అధికారులకు వింత పత్రాలు సమర్పించినప్పటికీ ప్రయోజనం లేదన్నారు. అన్న సార్ కాలనీ వద్ద రైల్వే గేట్ మూసివేయ డంతో ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనలో మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య రైల్వే అధికారులతో చర్చించి ఎన్ఎస్ఆర్ కాలనీ వద్ద గల రైల్వే గేటును మూసి వేయకుండా గేటు మూసివేయకుండా వెళ్లిపోయారని తెలిపారు.ఇటీవల గేటు మూసివేయడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.రైల్వే అధికారులు వెంటనే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేసి కాలనీ వాసుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు.

## శివయ్య సేవలో సినీ డైరెక్టర్ అనిల్ రావి పూడి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు అనిల్ రావిపూడి సినీ డైరెక్టర్ వారు ఈరోజు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేశారు. వారికి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.